



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 4 సంచిక: 37, పేజీలు - 08

మంగళవారం, జూన్ 4, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఇక రే'వంతు'

## - సచివాలయానికి వాస్తు మార్పులు

- ఇప్పటి వరకు మెయిన్ గేట్ నుంచి లోనికి సీఎం కాన్వాయ్
- ఇక నుంచి వెస్ట్ గేట్ నుంచి లోనికి, ఈస్ట్ గేట్ నుంచి బయటకు వెళ్లాలని నిర్ణయం
- సీఎం కార్యాలయం ఆరో అంతస్తు నుంచి తొమ్మిదో అంతస్తుకు మార్పు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో నాయకులు తమకు కలిసిరాని భవనాలకు వాస్తు మార్పులు, చేర్పులు చేయడం సహజమే. సొంత భవనాలు అయితే ఎవరికీ నష్టం ఉండదు. కానీ ప్రజాధనంతో కట్టిన భవనాలకు ఎవరికి అనుకూలంగా వారు మార్పులు చేయడం వాటికి ప్రజాధనం ఖర్చు చేయడమే చర్చనీయాంశం అవుతుంది. ఆరు నెలల క్రితం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అంతకుముందు బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉంది. తనకు పాత సచివాలయం అచ్చిరాదని మాజీ సీఎం కేసీఆర్ తన హయాంలో పాత సచివాలయం కూల్చి కొత్తది నిర్మించాడు. తర్వాత ఏడాది వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. ఆరు నెలల తర్వాత ఆయన ప్రారంభించి ఏడాది కూడా కాని కొత్త సచివాలయానికి వాస్తు మార్పులు చేపట్టారు. ఇక ఎమ్మెల్యేలు అయితే నియోజకవర్గ కార్యాలయాలు మార్పులు చేయించుకుంటున్నారు. కొంత మంది ఇప్పటికీ తమ కార్యాలయాల్లో అడుగు పెట్టలేదు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయానికి వాస్తు మార్పులు చేయించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

### సచివాలయంలో వాస్తు మార్పులు

ఇప్పటివరకు ప్రధాన కార్యాలయం గేటు నుండి లోపలికి వెళ్ళిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ ఇకనుంచి పశ్చిమ దిశగా ఉన్న గేటు నుంచి లోనికి వెళ్లనుంది. ఇక బయటకు తూర్పు దిశగా ఉన్న గేటు నుంచి వెళ్లాలని వాస్తు మార్పులు చేసినట్టు సమాచారం.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి సచివాలయంలో వాస్తుకు సంబంధించి మార్పులు చేయడం ప్రధానంగా కనిపిస్తుంది.

### సీఎం కార్యాలయం తొమ్మిదవ అంతస్తుకు మార్పు

అంతేకాదు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని గత తెలంగాణా సీఎం కేసీఆర్ తనకు కలిసొచ్చిన సంఖ్య అయిన ఆరుతో ఆరవ అంతస్తులో ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఆరవ అంతస్తు నుండి తొమ్మిదవ అంతస్తుకు సీఎం కార్యాలయాన్ని మార్పు చేస్తూ కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో తొమ్మిదవ అంతస్తులో సీఎం కార్యాలయ ఏర్పాటు పనులు కొనసాగిస్తున్నారు.

### కౌంటింగ్‌కు ముందు వాస్తు మార్పులపై ఆసక్తి

ఇక సౌత్ ఈస్ట్ గేటు ద్వారా ఐఏఎస్ ఐపీఎస్ తో పాటు ఉన్నతాధికారులు రాకపోకలు సాగించనున్నారు. సెక్రటేరియట్ లోపల మార్పులు చేర్పులు చేయిస్తున్న ప్రభుత్వం ఎందుకు కౌంటింగ్ సమయంలో మార్పులు చేయిస్తుంది అన్నది ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది . ఇప్పుడు మాత్రమే కాదు గతంలోనూ పిసిసి చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గాంధీభవన్లోను రేవంత్ రెడ్డి కొన్ని వాస్తు మార్పులు చేశారు.

6లో

# ప్రపంచ రికార్డు సృష్టించిన భారత ఓటర్లు

## - 64.2 కోట్ల మంది ఓటర్లతో భారత్ చరిత్ర




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2024 లోక్ సభ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటర్లతో భారత్ చరిత్ర సృష్టించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియను పక్కా ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసిన క్రమంలో సోమవారం సీఈసీ నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. అయితే, ఎన్నికల ముగింపుపై సీఈసీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. ఏడు విడతలుగా పోలింగ్ విజయవంతంగా జరిగిందని.. ఈసారి మహిళలు కీలక పాత్ర పోషించారని సీఈసీ చెప్పారు. ఈ సందర్భంగా ఓటర్లకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

### కీలక అంశాలివే


2024 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారిలో 31.2 కోట్ల మంది మహిళా

6లో

# ఈ కష్టం, శ్రమ మరొక్క 24 గంటలు కొనసాగించండి

## - కూటమి కౌంటింగ్ ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం

- కూటమి పార్టీల ఏజెంట్లతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- కూటమి ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచన
- ప్రతి ఓటూ కీలకమేనన్న విషయం గుర్తించాలని స్పష్టీకరణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో కూటమి పార్టీల ఏజెంట్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు ఓట్ల లెక్కింపు వేళ మూడు పార్టీల ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఐదేళ్ల పాటు పడ్డ కష్టాలకు రేపటితో అడ్డుకట్ట పడబోతోందని అన్నారు. "ఇప్పటివరకు ఎంతో కష్టపడ్డారు ఈ కష్టాన్ని, శ్రమను వచ్చే 24 గంటల పాటూ కొనసాగించాలి. ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డాం. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాంతం చేయాలనుకున్న వైసీపీకి సుప్రీం కోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదు. ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ కౌంటింగ్ లో హింసకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంది. కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు నిబంధనలు పాటించేలా పట్టుబట్టాలి. కౌంటింగ్ ఏజంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లాలి. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని రౌండ్లు

6లో

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో 1100 కోట్ల నేరం

## - 292 కోట్లలో కవిత పాత్ర



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈడీ కేసులో జ్యుడీషియల్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి కస్టడీని పొడిగించింది. ఈసారి వారం రోజులో పది రోజులో కాకుండా ఏకంగా జులై 3వ తేదీ వరకు నెల రోజుల పాటు రిమాండ్‌ను న్యాయస్థానం పొడిగించింది. మరోవైపు సీబీఐ కేసులో జూన్ 7 వరకు కస్టడీని పొడిగించింది

6లో

# నిఘా నీడలో ఆంధ్రప్రదేశ్

## - భారీగా కేంద్రబలగాలు - గీత దాటితే తాట తీసుడే



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ రోజు, పోలింగ్ ముగిసిన తర్వాత చెలరేగిన హింసాత్మక ఘటనలు, చోటుచేసుకున్న అనేక సంఘటనలు ఏపీలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. పోలింగ్ సందర్భంగా ఏపీలో పోలీస్ యంత్రాంగం ఫెయిల్ కావడంపైన కేంద్ర ఎన్నికలకమిషన్ కూడా సీరియస్ అయింది. ఈ క్రమంలో నేడు ఓట్ల లెక్కింపు జరగనున్న కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి పరిస్థితిని పర్యవేక్షిస్తుంది ఎన్నికల కమిషన్. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల క్రతువు ఒక ఎత్తు అయితే నేడు జరిగే ప్రక్రియ మరో ఎత్తు. ఇది చాలా కీలకం అందుకే ఎన్నికల సంఘం చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. కనురెప్ప వేయకుండా పహారా కాస్తోంది. ఇప్పటికే పోలంగ్ తర్వాత రోజు ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతాల్లో విధ్వంసాలు జరిగాయి. దీంతో మరింత అప్రమత్తమైంది. అసలు అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. నిఘా నీడలో ఆంధ్రప్రదేశ్ ఉంది. అడుగడుగడునా బారికేడ్లు దర్శనమిస్తున్నాయి. ఖాకీలు దర్శనమిస్తున్నాయి. పది మంది కలిసి తిరుగుతున్నా ప్రశ్నిస్తున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతాల్లో భద్రత మరింత కట్టుదిట్టంగా ఉంది. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో మరింత సెక్యూరిటీ కల్పించారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు అంచెల భద్రతను పెట్టారు. అధికారిక అనుమతి లేని వ్యక్తులను ఆ పరిసరాల్లోకి రానివ్వడం లేదు.

6లో

# తెలంగాణ వ్యాప్తంగా 34 కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు

## - 12 టీమ్‌లతో ఫుల్ టైట్ సెక్యూరిటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉదయం 8 గంటలకు కౌంటిగ్ స్టార్ట్ అవుతుంది. 17 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 34 ప్రదేశాల్లో కౌటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెలంగాణలో 49 మంది అబ్జర్వర్ల, 2440 మైక్రో అబ్జర్వర్లను నియమించింది ఎన్నికల సంఘం. వీళ్లకు సహాయం చేసేందుకు పది వేల మంది సిబ్బందిని ఈసీ నియమించింది. వీళ్లతోపాటు మరికొందర్ని అదనంగా నియమించారు. అవసరమైనప్పుడు వారి సేవలను కూడా వినియోగించుకుంటారు. తెలంగాణలో ఎక్కువ రౌండ్లు చొప్పదండి, దేవరకొండ యాకూత్పుర లో ఉన్నాయి. అక్కడ 24 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది. అతి తక్కువ ఆర్మూర్, అశ్వరావుపేట, భద్రాచలంలో ఉన్నాయి. ఈ కేంద్రాల్లో కేవలం 13 రౌండ్లలోనే కౌంటిగ్ పూర్తికానుంది. ఈసారి తెలంగాణలో దాదాపు మూడు లక్షల వరకు పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. చేవెళ్ల, మల్కాజ్‌గురిలో వీటిని లెక్కిస్తారు. భద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంది ఎన్నికల సంఘం. ప్రతి కేంద్రంలో సీసీకెమెరాలతో నిఘా పెట్టింది. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ సెంటర్ వరకు ఈవీఎంలు తరలించేటప్పుడు కూడా సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందని. దీంతోపాటు 12 బృందాల కేంద్ర బలగాలతో సెక్యూరిటీ ఏర్పాటు చేసింది.

6లో

# మనకు పడిన ఓటు ఒక్కటి కూడా వదలొద్దు

## - కౌంటింగ్‌లోనూ వైసీపీ తగ్గేదేలే



**తాడేపల్లి (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల్లో కీలక ఘట్టమైన ఓట్ల లెక్కింపు నేడు జరగనుంది. అధికారంలోకి రావాలంటే ముఖ్యమైన కౌంటింగ్ కు ముందురోజు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైసీపీ శ్రేణులకు సందేశాన్నిచ్చారు. వైనాట్ 175 అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీ అధినేత జగన్ ఈ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలందరూ గొప్ప పోరాట స్ఫూర్తిని చాటారని కితాబిచ్చారు. నేడు జరగనున్న ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని వైసీపీ శ్రేణులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ సీపీకి వేసిన ప్రతి ఓటునూ మన పార్టీ ఖాతాలోకి వచ్చేలా అప్రమత్తంగా వ్యవహరించి, మరోసారి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి లండన్ పర్యటన ముగించుకుని రెండు రోజుల కిందట తిరిగొచ్చారు. లండన్ పర్యటన నుంచి తిరిగొచ్చి తరువాత ఏపీ ఎన్నికల కౌంటింగ్ పై

6లో

# పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు

## - రేవంత్ రెడ్డి కీలక సూచనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి పార్టీ అభ్యర్థులు, ఇంఛార్జులు, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

6లో

# నైరుతి ఎంట్రీ

## - ఇక దంచుడే దంచుడు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ వాసులకు వాతావరణ శాఖ చల్లటి కబురు వినిపించింది. ఇన్ని రోజులు భానుడు తన ప్రతాపం చూపిస్తే ఇక తన వంతు వచ్చిందంటున్నాడు వరుణుడు. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రుతుపవనాలు చాలా చురుగ్గా కదులుతున్నాయి. అనుకున్న దానికంటే ముందుగానే నైరుతి రుతువపనాలు తెలుగు రాష్ట్రాలను

6లో

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

## - ముందుగా కొవ్వూరు, నర్సాపురం ఫలితాలు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 6న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. రాష్ట్రానికి 110 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించింది. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఉంది. ఏపీలో మొత్తం 8.88 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. 26,473 మంది హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారు. 26,721 మంది సర్వీసు ఓటర్లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేశారు. పార్లమెంటు

6లో

# క్షయ నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి

## - జిల్లా వైద్యా రోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వర్ రావు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించే లక్ష్యంగా పని చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్. వెంకటేశ్వర్ రావు పిలుపు నిచ్చారు. సోమవారం నాడు కామినేని ఆస్పత్రి లోని ఇందిరా ఆడిటోరియంలో నిర్వహించనున్న బీసీజి వాక్సిన్ అధ్యయన కార్యక్రమ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని 2025 వరకు పూర్తి చేసే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ నియంత్రణధికారి డాక్టర్. అరుణకుమారి మాట్లాడుతు క్షయ నిర్మూలనకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రజల్లో మరింత లోతుగా అవగాహణ కల్పించాలని సూచించారు. క్షయ నిర్మూలనలో భాగంగా18 సంవత్సరాలు పైబడిన వారికి బిసీజి వ్యాక్సిన్ వేసే కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహణ కల్పించాలని సిబ్బందిని కోరారు. ముఖ్యంగా18 సంవత్సరాల పైబడిన వారిలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, గతంలో క్షయ భారిన పడి స్వస్థత పోందినవారు,డయాబెటిక్ (మధుమేహ వ్యాధిగ్రస్తులు) 60 సంవత్సరాలు పైబడిన వారు,శారీరకంగా



బలహీనంగా ఉన్నవారు, ధూవపాణం చేసేవారిని గుర్తించి బిసీజీ టీకా వేయాలని ఇందుకు గాను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే ద్వార బిసీజీ టీకాకు అర్హులను గుర్తిస్తామని తెలిపారు.ఇందుకు గాను సిబ్బంది కార్యోణ్ముకులై ఇంటింటి సర్వే చేసేందుకు సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు.అలాగే గ్రామ గ్రామాన బిసీజీ వ్యాక్సిన్ పట్ల విస్తృత



ప్రచారం చేసేందుకు కార్యాచరణ రూపోందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఇక బిసీజీ టీకా వేసుకోవడం వలన ఎలాంటి దుష్ఫలితాలు ఉండవనే విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ రోజు నిర్వహిస్తున్న బిసీజీ వ్యాక్సిన్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వైద్యులు హెల్త్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గోన్నారు

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కు చెందిన వీర వెంకట అర్జున షణ్ముఖ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60,000 వెయిల ఆర్థిక సాయాన్ని సోమవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారునికి చెక్కురుపైన నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమికే ప్రజలు పట్టం

## - తేదేపా సీనియర్ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు
## - తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్
## - చంద్రబాబు నాయుడు, నెలవల విజయశ్రీ గెలవాలని ప్రత్యేక పూజలు

**ఓజిలి( ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీ కూటమికే పట్టం కట్టనున్నట్లు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట ఎమ్మెల్యే గా నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని తేదేపా సీనియర్ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ తెలిపారు.మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అట్లా మల్లికార్జున్ యాదవ్ అధ్వర్యంలో సోమవారం ఓజిలి మండలం కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు విసుగు చెందిన ప్రజలు చంద్రబాబుకు పట్టం కడుతున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు చంద్రబాబు నాయుడు నెలవల విజయశ్రీ న్యాయం చేస్తారని అలాగే సులూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు ధీమా వ్యక్తంచేశారు.ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థలు విడుదల చేసిన ఫలితాల్లో టీడీపీ కూటమిదే విజయం అని తేలిపోయిందని వారు తెలిపారు.వైసీపీ వ్యతిరేక విదానాలకు ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో వెల్లడైందన్నారు. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థలు టీడీపీ కూటమిదే అధికారం అని తేల్చాయన్నారు.జూన్ 4వ తారీఖున ఓట్ల లెక్కింపు సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం, ఎన్నో ఆటంకాలు కల్పించాలని చూస్తుంది.





శివుని ఆశీస్సులతో, వినాయకుని దీవెనలతో ఆంధ్రదేశంలో ,ఆంధ్ర ప్రజలకు ,చంద్రబాబు నాయుడు కి సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ కిఅండగా ఉంటూ మీ ఆశీర్వాద బలంతో తొమ్మిదవ తారీఖున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి శివయ్య, విఘ్నేశ్వరుని ఆశీర్వాదం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్,తేదేపా నాయకులు మైలం జయ చంద్ర రెడ్డి,మైలం మధుసూదన్ రెడ్డి, తేదేపా యువ నాయకులు అట్లా మల్లికార్జున్ యాదవ్, రఫీ,అలిమిలి కృష్ణారెడ్డి, సాయి,నన్నూరు వెంకటేశ్వర్లు, ఓజిలి భాస్కర్, దేవరపాటి శ్రీనివాసులు,కోటి, ముమ్మడి సుబ్రహ్మణ్యం, ముమ్మడి సుధాకర్, సిద్ధపరెడ్డి చెంచయ్య, తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మెదక్ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి , జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జెడ్పి ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు కార్యకర్తలు కలసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే హరీష్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు , మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి , కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరాములు, ఘనపూర్ సొసైటీ డైరెక్టర్ సోమ నర్సింలు, కొల్చారం మండలం టిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు శ్రీకాంత్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 1998-99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకొని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. బాలురందరూ ఒకే రకమైన టీ షర్టు ధరించి అందరూ సమానమేనని చెప్పకనే చెప్పారు. ధర్పల్లి మండల పరిధిలోని దుబ్బాక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 -99 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 25 వసంతాలు పూర్తి చేసుకొన్న విద్యార్థులు అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, బాల్య మిత్రులు ఒకే వేదికపై చేరుకొని సంతోషంగా గడిపారు. అన్నా తమ్మి అక్క చెల్లి మామ బావ అంటూ ఆత్మీయ పలకరింపులతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఆ తర్వాత పూర్వ విద్యార్థులు సమావేశమై గడిచిన బాల్య దశ ను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

# గోవింద్ పల్లి లో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామంలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. శివసత్తుల పూనకాలతో గ్రామంలోని ప్రతి వీధి నుంచి మహిళలు బోనం నెత్తిన పెట్టుకొని పోచమ్మ గుడికి భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంట, పిల్ల జెల్లా సల్లంగా చూడు తల్లి అంటూ పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు కుంట రాంబాబు(బాపు రావు),రాజన్న, బాబాన్న, నరేష్, నిశాంత్, గంగారాం,దినేష్ ,పోషన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఓట్ల కౌంటింగ్‌లో నిమగ్నమైన ఎన్నికల అధికారులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని నాలుగు సెగ్మెంట్లకు మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను ఓట్ల లెక్కింపు కోసం కేటాయించడం జరిగింది. ఈ కేంద్రంలో మంథని, రామగుండం , ధర్మపురి ,పెద్దపల్లి ఈ నియోజకవర్గాలలోని ఓట్లను తగు రీతిలో జాగ్రత్తలతో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సుమారుగా 14 టేబుల్లలో కౌంటింగ్ కు ఆదేశాలు జారీ చేసినారు. ఈ కౌంటింగ్ సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచనలు ఒక క్షణం విస్మరించిన ప్రమాదం పొంచి ఉంటుంది కాబట్టి సూక్ష్మ అన్వేషణ తోనే ప్రతిక్షణం నిర్లక్ష్యానికి అలసత్వానికి లోను కాకుండా ఆదమరిచి వ్యవహరిస్తే పెను ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి శాస్త్ర సాంకేతిక రంగమైన ఈవీఎంల ద్వారా కౌంటింగ్ ఉన్నప్పటికీ కూడా అభ్యర్థుల జాతకాలు తారుమారయే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి కాబట్టి సిబ్బంది ఎన్నికలలో పారదర్శకంగా, జవాబుదారితనంగా వ్యవహరించి లోటుపాటు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అభ్యర్థిస్తున్నారు.

# మంథని మున్సిపల్ మన ఇల్లు లాంటిది.

- పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత.
- నిబంధనలు పాటించనిచో జరిమానాలు విధిస్తాం.
- మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి.





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని వర్తక, వాణిజ్య వ్యాపారాలు నిర్వహించే నిర్వాహకులు మున్సిపల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ చైర్మన్ కోరారు. ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదరాలను వేస్తూ తమ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడమే కాకుండా చుట్టుపక్కల వారికి అసౌకర్యాలు కలిగిస్తున్నారని అటువంటి చర్యలను ఇకనైనా మానుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేస్తూ జరిమానాలను విధిస్తామని హెచ్చరించారు. నిత్యం తమ సిబ్బంది వాహనాల ద్వారా చెత్తను సేకరిస్తున్నారని అయినప్పటికీ కొంతమంది వ్యాపారస్తులు తమ దుకాణాలలోని చెత్తను ఇష్టాను రీతిలో రోడ్లపై వేస్తున్నారని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితిలో సహించబోమని కచ్చితంగా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ వ్యాపారాలను నిర్వహించుకోవాలని సూచించారు. మంథని కేంద్రం మనందరికీ ఇల్లు లాంటిదని మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆ బాధ్యతను ప్రతి ఒక్కరు కచ్చితంగా నిర్వర్తించాల్సిందేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి మున్సిపల్ కౌన్సిలర్ వీకే రవి, చొప్పకట్ల హనుమంతు కుర్ర లింగయ్య లతోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల మధ్య ఘనంగా శేఖర్ సాగర్ జన్మదినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** నగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, స్వచ్ఛ తెలంగాణ దిన పత్రిక సంపాదకులు శేఖర్ సాగర్ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సరస్వతి స్వచ్ఛంద సేవా సంస్థలో అనాథ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ స్వచ్ఛ తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ జుట్టు సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు



సీనియర్ జర్నలిస్టులు పాల్గొని అనాథ పిల్లలతో కలిసి ప్రత్యేక కేక్‌ను శేఖర్ సాగర్ చేతుల మీదుగా కట్ చేయించి, గజమాలలు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ సాగర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను సరస్వతి స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పిల్లలకు ఎలాంటి సహాయం కావాలన్నా తాను ముందుంటానని సంస్థ నిర్వాహకులకు తెలిపారు. మంచిగా చదువుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు. పిల్లలకు స్వీట్లు, కేక్ పంచిపెట్టిన అనంతరం భోజనాలను శేఖర్ సాగర్ స్వయంగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహంకాళి సుధీర్, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు, శ్రావణ్, జుట్టు సాయి, విష్ణు, దుర్గ ప్రసాద్, సగర సంఘం రాష్ట్ర నాయకులు, స్టేట్ జనరల్ సెక్రటరీ గౌరకల్ల సత్యం సగర, స్టేట్ వైస్ ప్రెసిడెంట్, పెద్దబుద్దుల సతీష్ సగర, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ సురేష్ సగర, స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ మహేందర్ సగర్, రాష్ట్ర యువజన కోశాధికారి సాయి గణేష్, యువజన నాయకులు నితిన్ సగర, సరస్వతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు పద్మలతారెడ్డి పాల్గొన్నారు.

### సమర్థవంతమైన విధులు ద్వారానే

## అద్భుత ఫలితాలు

**ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో సిబ్బంది కృషి అభినందనీయం.**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం విరుపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, డిసిఆర్బీ,ఎస్బి, సీసీఎస్ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు , ఆర్ ఐ లు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు.

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (జూన్ 1 నుండి 30 వరకు) పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టకూడదని తెలిపారు.

### ములుగు జిల్లా వాజేడు మండలంలో ఘటన

## అటవీ ప్రాంతంలో పేలుడు



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** వాజేడు మండలంలో దారుణం జరిగింది పోలీసులను టార్గెట్ చేస్తూ కొంగాల అడవి ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ప్రెజ ర్ బాంబు సోమవారం పేలింది ఈ ఘటనలో ఒకరు చనిపోయారు జగన్నాధపురం గ్రామానికి చెందిన ఐదుగురు ఇల్లెందుల ఏసు. ఇల్లెందుల రమేష్. ఇల్లందుల పకీరు. ఇల్లందుల పాల్గుణ. అరికిల్ల లక్ష్మయ్య. కట్టెల కోసం అని కొంగాల అటవీ ప్రాంతానికి ఉదయం వెళ్లారు గుట్ట పైకి వెళ్తున్న సమయంలో దారిలో అమర్చిన బాంబు పేలి ఇల్లందుల ఏసు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది మిగతా నలుగురు సేఫ్ గా ఉన్నారు ఎలాంటి గాయాలు కాలేదు ప్రెజర్ బాంబు పేలడంతో శబ్దానికి దూరంగా పరిగెత్తారు కొంగాల గుట్టపై బాంబు పేల డంతో చుట్టుపక్కల గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి ఆరా తీస్తున్నారు

## కూటమిదే తిరుగులేని విజయం

**- నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం**

**- తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** కూటమి తిరుగులేని విజయం సాధించబోతోందని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాబోతున్నారని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా నెలవల విజయశ్రీ మంగళవారం గెలవబోతుందని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయం పాటించాలని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైసీపీ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు నేర్పించిన క్రమశిక్షణనే అనుసరిద్దామని తెలిపారు. వైకాపా కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టే విధంగా ఏజంట్లు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని చెప్పారు.టీడీపీ కార్యకర్తలు అనుసరించే విధానం, యావత్ భారత దేశానికి ఆదర్శం కావాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, 24 గంటలు పనిచేసే చంద్రబాబు నాయుడుకు జనం పట్టం కట్టబోతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, సూళూరుపేటలో విజయశ్రీ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్రంలో ఎన్డీయే ఘనవిజయం సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అవసరమనే అభిమతంతోనే దేశ, విదేశాల నుంచి ఖండాంతరాలు దాటి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి ఓటింగ్ లో ఎన్నడూ లేనివిధంగా పాల్గొనడం జరిగిందన్నారు. అదే టీడీపీ గెలుపునకు నాంది పలికిందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని, ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉంటారని నమ్మకం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని యువత నమ్మడం జరిగిందన్నారు. వీరందరి ఆశీర్వాదంతో చంద్రబాబు ఎన్నికల్లో తిరుగులేని సాధించి విజయఢంకా మోగించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. జరిగిన ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్క టీడీపీ నేతకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రేపు కూటమి అధికారాన్ని అందుకోనుందని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట ఎమ్మెల్యే గా నెలవల విజయశ్రీ గెలవబోతున్నారని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు.

## పిన్నెల్లికి షాక్

**న్యూఢిల్లీ :** మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. పిన్నెల్లిపై సుప్రీం కోర్టు ఆంక్షలు విధించింది. కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎం ధ్వంసం చేసిన వీడియోను పిటిషనర్ తరపు న్యాయవాది ప్రదర్శించారు. దీనిపై మీ సమాధానం ఏంటని పిన్నెల్లి తరపున న్యాయవాదులను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. పిన్నెల్లికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం చేసింది. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లికి తదుపరి విచారణలో అన్ని అంశాలను దృష్టి పెట్టుకుని హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వాలని హెచ్చరించింది. తర్వాతి విచారణలో పూర్తి స్థాయి విచారణ చేస్తామని తెలిపింది. పిన్నెల్లి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో టీడీపీ నేత నంబూరి శేషగిరిరావు పిటిషన్ వేశారు. బెయిల్ రద్దు పిటిషన్‌తోపాటు మరో రెండు పిటిషన్లు వేశారు. నంబూరి పిటిషన్లపై జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ సందీప్ మోహతా ధర్మాసనం విచారణ జరిపింది.

## స్టాక్స్... ఫుల్ జోష్

**ముంబై :** ఎగ్జిట్ పోల్స్ అంచనా స్టాక్ మార్కెట్లలో ఫుల్ జోష్ నింపింది. ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందన్న అంచనాలతో అంతా ఊహించిన విధంగానే దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 2,621.98 పాయింట్లతో (3.55 శాతం వృద్ధి) 76,583 స్థాయి వద్ద ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 807.20 పాయింట్లు (3.58 శాతం) అద్భుత లాభంతో 23,337.90 వద్ద ప్రారంభమైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83 వద్ద ప్రారంభమైంది. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకింగ్ షేర్లు భారీ లాభాల్లో ఉన్నాయి. పవర్ గ్రిడ్స్, ఆదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, ఎంఅండ్ఎం, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ కంపెనీల షేర్లు భారీ లాభాల్లో ఉన్నాయి. ప్రస్తుతం పవర్ గ్రిడ్ 6.3 శాతం, ఎన్‌టీపీసీ 4.9 శాతం, ఎంఅండ్ఎం 4.8 శాతం మేర లాభాల్లో ఉన్నాయి. అయితే, ఎన్నికల ఫలితాలు మంగళవారం విడుదల కానున్న క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని స్టాక్ మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.ఆటోమోటివ్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్స్యూమర్ డిస్క్రీషియనరీ షేర్లు మరింత ఆకర్షణీయంగా ఉన్నాయి. అటు బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, కెమికల్స్ రంగాల షేర్లలోనూ పెట్టుబడులకు వీలుంది. మదుపర్లు తమ ఆర్థిక లక్ష్యాలు, అందుబాటులో ఉన్న నగదు నిల్వలు, మార్కెట్ అంచనాలు బేరీజు వేసుకుని ఇన్వెస్ట్ చేయాలని నిపుణులు పేర్కొంటున్నారు

## కరీంనగర్‌లో బెట్టింగ్ జోరు

**కరీంనగర్ :** రీంనగర్ పార్లమెంటు వైపే అందరి దృష్టి పడింది. ఇక్కడి ముఖ్యనేతలు బరిలో ఉండడంతో ఫలితంపై అసక్తి ఎర్పడింది. దీంతో పెద్ద ఎత్తున బెట్టింగ్‌ల జోరు అందుకుంది. భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని బెట్టింగ్ కాసే వారి సంఖ్య ఎక్కువగా ఉందట. ఇక్కడ మాత్రం బీఅర్ఎస్ పోటీ గురించి ఎవరూ పట్టించుకోవటం లేదట. మరికొన్ని గంటలలో ఫలితాలు రానున్న నేపథ్యంలో నేతలల్లో ఉత్కంఠ నెలకొంది. అంతే కాకుండా మూడు పార్టీ ల రాష్ట్ర నాయకత్వం కూడ కరీంనగర్ ఫలితం పైనె ఆసక్తి కనబరుస్తుంది.కరీంనగర్ పార్లమెంటు స్థానం రాష్ట్రంలో కీలక స్థానంగా మారింది. ఇక్కడ మూడు పార్టీలకు గెలుపు ఎంతో కీలకం. ఉద్యమ సమయంలో బీఅర్ఎస్‌ను కాపాడింది ఈ ప్రాంతమే. బీజేపీకి అండగా నిలిచింది కూడా కరీంనగరే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కి మెజారిటీ స్థానాలు అప్పజెప్పింది ఇక్కడి ఓటర్లే. అంతేకాకుండా ఇక్కడ బలమైనా అభ్యర్థులు బరిలో ఉండడంతో పోరు కూడా మరింత ఆసక్తి రేపుతుంది.భారతీయ జనతా పార్టీ తరుపున ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీఅర్ఎస్ నుండి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుండి వెలిచాల రాజేందర్ రావు పోటి పడున్నారు. ప్రచార సమయంలో ఎవరూ వెనక్కి తగ్గలేదు. రాష్ట్ర వ్యాప్తంగా బండి సంజయ్‌కు క్రేజ్ ఉన్న కారణంగా ఇక్కడ ఎలాంటి ఫలితం వస్తుందోనని ఆసక్తి కనబరుస్తున్నారు. అంతేకాకుండా గుట్టుచప్పుడు కాకుండా ఇక్కడ ఎవరూ గెలుస్తారోనని పెద్ద ఎత్తున బెట్టింగ్ నిర్వహిస్తున్నారు.మరోవైపు బీఆర్ఎస్ నుండి పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ఆ పార్టీలో కీలక నేత. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో సభ్యుడిగా, కేసీఆర్ హయాంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా సేవలందించారు. సహజంగానే బీఅర్ఎస్ శ్రేణులు వినొాద్ కుమార్ గెలుపు గురించి చర్చించుకుంటున్నారు. ఇక్కడ ఎలాంటి ఫలితం ఉంటుందోనని అసక్తిగా ఎదరుచూస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ బలంగా ఉండడంతోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వెలిచాల రాజేందర్ రావుకి టికెట్ ఇప్పించి ప్రచారంలో ముందుండి నడిపించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి బలమెంత? ఎలాంటి ఫలితం వస్తుందనే ఆసక్తి కూడా కనబడుతుంది. ఈ మూడు పార్టీల కార్యకర్తలే కాకుండా సాధారణ జనం కూడా ఇక్కడి ఫలితం పైనా అతృతగా ఎదురుచూస్తున్నారు..!ఇటీవల బెట్టింగ్ లు నిర్వహించడం కామన్ అయిపోయింది. ముఖ్యంగా హాట్ సీట్ లో ఎక్కువ బెట్టింగ్ లు నిర్వహిస్తారు. ఇప్పుడు కరీంనగర్ స్థానం కూడా ఈ లిస్టులో చేరిపోయింది. దీంతో బెట్టింగ్ జోరందుకుంది. పోలీంగ్ సరళీ అధారంగా బెట్టింగ్ కి సిద్ధం అవుతున్నారు. ముఖ్యంగా బీజేపీ గెలుస్తుందని బెట్టింగ్ నిర్వహించే వారి సంఖ్య ఎక్కువగా కనబడుతుంది. అయితే బెట్టింగ్ రాయుళ్ళపైనా పోలిసులు ఓ కన్ను వేశారు. కౌంటింగ్ సమయం దగ్గర పడ్డకొద్దీ అందరిలో ఉత్కంఠ మరింత పెరుగుతోంది.

## స్పాట్‌లోని గొడ్డలిని తయారు చేసి చూపించిన పోలీసు అధికారి..

**రాజన్న సిరిసిల్ల** కష్టనష్టాలకోర్చి కొలిమిలో నిప్పులు రాజేసి వ్యవసాయ పనులకు పనికొచ్చే పరిక రాలను తయారు చేసే కమ్మరి వృత్తి నుంచి ఖాకీ కొలువు సాధించిన పోలీసు అధికారి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న వీడియో ప్రస్తుతం జిల్లాలో వైరల్గా మారింది. నేర్చుకున్న పని ఎన్ని సంవత్సరాలైన మరవలేము అనే మాట ఇప్పుడు ఈ వీడియో చూస్తున్న ఓ పోలీస్ అధికారిని చూస్తే చెప్పవచ్చు. వృత్తిలో భాగంగా వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి చందుర్తి మండలం మల్యాల గ్రామానికి వచ్చాడు. దాంతో అటు వైపుగా ఓ కమ్మరి ఇనుప పనిముట్లు చేస్తుండగా అతని వద్దకు వెళ్లి సుత్తి, శానం తీసుకొని గొడ్డలిని తయారు చేశాడు. దాంతో చూపరులు అవాక్కయ్యారు. నేటి కుల వృత్తికి డీఎస్పీ నాగేంద్రచారి ఆదర్శమని చెప్పవచ్చు. సుత్తి, శానం పట్టి డీఎస్పీ చేతి వృత్తిని గుర్తు చేసుకొని పనిచేసిన దృశ్యం ప్రస్తుతం సామాజిక మాద్యమాల్లో వైరల్ అవుతోంది.

## పెద్దపప్పూరు ఎస్సైపై సస్పెండ్ వేటు

**తాడిపత్రి** తాడిపత్రి నియోజకవర్గనీ నుంచి బహిష్కరణకు గురైన స్వతంత్ర అభ్యర్థి ని అరెస్ట్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన పెద్దపప్పూరు ఎస్ఐ శరత్ చంద్రను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. - ఎన్నికల పోలింగ్ రోజు, మరుసటి రోజు జరిగిన రాళ్ల దాడిలో స్వతంత్ర అభ్యర్థి, జేసీ ప్రభాకరరెడ్డి ప్రధాన అనుచరుడు పరిమి సోమశేఖరనాయుడుపాల్గొన్నాడు. దీంతో ఆయనను నియోజకవర్గంలో పర్యటించరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టు ఆదేశాలు ధిక్కరించి ఆయన పెద్దపప్పూరు మండలంలో సంచరిస్తున్నట్లు తెలుసుకున్న ఉన్నతాధికారులు వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్ఐ శరత్ చంద్రను ఆదేశించారు. అయినా ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అతని పై సస్పెన్షన్ వేటు వేశారు...

## బస్సు బోల్తా.. మహిళ మృతి

**నరసరావుపేట** పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం వద్ద తులసి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. కర్ణాటక నుండి యానాం వెళ్తున్న ట్రావెల్స్ బస్సు లో 39 మంది ప్రయాణికులు వున్నారు. ఘటనలో ఓ మహిళ మృతి చెందింది.

డ్రైవర్ ర్ తో సహా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా 19 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతి చెందిన మహిళ విజయవాడకు చెందిన దివ్య గా ప్రయాణికులు వెల్లడించారు. మృతురాలు దివ్యతో పాటు బస్సులో ప్రయాణిస్తున్న తన 10 ఏళ్ల కొడుకు వరుణ్ కి స్వల్ప గాయాలుఅయ్యాయి. క్షతగాత్రులను నరసరావుపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారర. రాత్రి నుండి కురుస్తున్న వర్షం దాటికి రోడ్డుపై విరిగిపడ్డ చెట్టు కొమ్మలను తప్పించబోయి ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం..

## సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా ఉత్సవాల్లో పాల్గొన్న కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ,పార్టీ అధ్యక్షులు,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ .తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర సాధకులు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాను సారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 1 నుండి 3 వరకు వివిధ కార్యక్రమాలు చేయాలనీ పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు. అందులో భాగంగా ఈరోజు సూర్యాపేట పార్టీ కార్యాలయంలో ముగింపు ఉత్సవాల్లో కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ గారి పాలనలో అన్ని రంగాలలో దేశంలో లేని అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలబడింది.24 గంటల కరెంటు,రైతుభిమ,రైతుబంధు,కళ్యాణలక్ష్మి వంటి అనేక పధకాలు ప్రవేశపెట్టిన ఘనత మన కెసిఆర్ గారికే దక్కుతుంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 6నెలలు అయినా కుడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైనదని ధ్వజమెత్తారు.ఇకనైనా మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని లేని పక్షంలో హామీలు నెరవేర్చవరకు మరొక ఉద్యమం తప్పదు అని అన్నారు.ఇట్టి కార్యక్రమం అనంతరం సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ లో వివిధ ఇబ్బందులలో చికిత్స తీసుకుంటున్న పెషేంట్లకీ పండ్లు,ఫలహారాలు ఇచ్చి అధైర్యపడవద్దు అని మనోధైర్యం ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గుజ్జ దీపిక, జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ విషయాలకే ప్రాధాన్యం

**తిరుపతి :** ఏపీ ఎన్నికల ఫలితాలకు కౌంట్ డౌన్ కొనసాగుతోంది. జూన్ 4న ఫలితాలు రానున్నాయి. ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తోంది. ఏ ఇద్దరు కలిసినా వ్యక్తిగత విషయాలు కంటే.. రాజకీయ అంశాలకే ప్రాధాన్యత దక్కుతుంది. ఎవరు గెలుస్తారు?ఎవరు ఓడిపోతారు? గెలిస్తే ఎంత మెజారిటీ వస్తుంది? ఓడిపోతే ఎంత తేడాతో? ఎక్కడ చూసినా ఇదే చర్చ. ఏ నోట చెప్పినా ఇదే మాట. మొత్తానికైతే జగన్, చంద్రబాబు, పవన్ లకు మించి సామాన్య జనాల్లోనే ఎన్నికల కౌంటింగ్ పై అంచనాలు ఉన్నాయి. చాలామంది టెన్షన్ టెన్షన్ తో గడుపుతున్నారు.సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న అతి అంతా ఇంతా కాదు. అప్పుడే పలానా ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ ద్విచక్ర వాహనాల నంబర్ ప్లేట్లకు అతికిస్తున్నారు. కార్లకు సైతం స్టిక్కర్లు దర్శనమిస్తున్నాయి. వైసీపీ నేతలు అయితే జూన్ 9న జగన్ విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తారని కూడా చెప్పుకొస్తున్నారు. ఆరోజు వైజాగ్ లో హోటల్లు, రిసార్టు బుక్ అయిపోయాయని కూడా చెబుతున్నారు. రైళ్లు, విమానాల టిక్కెట్లు కూడా ఖాళీ లేదని ప్రచారం చేస్తున్నారు. మరో అడుగు ముందుకేసి జగన్ ప్రమాణస్వీకారం రోజు వైసీపీ శ్రేణులకు ఫుడ్ మెనూ ఇది అంటూ.. ఒక జాబితా సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది. ఇక బెట్టింగుల గురించి చెప్పనవసరం లేదు. ఆఫ్లైన్ నుంచి ఆన్లైన్ వరకు బెట్టింగులు కొనసాగుతూనే ఉన్నాయి.రాజకీయాలపై విపరీతంగా మోజు ఉన్నవారు, పార్టీలపై పిచ్చి ఉన్నవారు ఒక రకమైన టెన్షన్ వాతావరణంతో గడుపుతున్నారు. మందుబాబులు అయితే తెగ తాగేస్తున్నారు. ప్రతిక్షణం కౌంటింగ్ గురించి ఆలోచించే వారు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల టెన్షన్ గురించి సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. రెండు జట్ల మధ్య కబాడీ మ్యాచ్ జరుగుతుంటే..జట్లలో ఉండే క్రీడాకారుల కంటే.. ఆ ప్రాంగణంలో ఉన్న ప్రేక్షకులు టెన్షన్ తో గడుపుతుంటారు. కబాడీ క్రీడకు సంబంధించి ఏవేవో సూచనలు ఇచ్చి క్రీడాకారులను ఉత్సాహపరుస్తుంటారు. ఇప్పుడు అదే వీడియోను జతపరుస్తూ.. ఎన్నికల్లో పోటీ చేసిన వారి కంటే.. పార్టీల అధినేతల కంటే వీరికే టెన్షన్ అంటూ మిమ్స్ పెడుతూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా ఇంతా కాదు. ప్రజల్లో ఆ తరహా టెన్షన్ ఉందని చెప్పేందుకు ఈ వీడియో ది బెస్ట్ ఉదాహరణగా మిగిలింది.

# ఉమ్మడి రాజధాని ఇక ముచ్చటే

**హైదరాబాద్** పదేళ్లుగా ఏపీ, తెలంగాణకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగనుంది. రాష్ట్ర విభజన నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఇదే సమయంలో హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్ని భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది.ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం? జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా నిర్ణయించారు. 10 సంవత్సరాలకు మించకుండా హైదరాబాద్ అనేది? తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు ఉమ్మడి రాజధానిగా ఉండాలి. 10 సంవత్సరాల వ్యవధి ముగిసిన తర్వాత? హైదరాబాద్ అనేది తెలంగాణకు శాశ్వత రాజధానిగా ఉంటుంది. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించింది.ఈ పది సంవత్సరాల కాలంలో?. ఏపీ సొంత రాజధానికి షిఫ్ట్ అయ్యే వరకు హైదరాబాద్ నుంచి కార్యకలపాలను నిర్వహించుకునే అవకాశం ఉంది. చట్ట ప్రకారం? సచివాలయ సముదాయంలోని కొంత భాగంతో పాటు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. అదేవిధంగా సోమాజిగూడలోని రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు.ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత సుమారు ఏడాది పాటు ఆంధ్ర ప్రదేశ్ పరిపాలన హైదరాబాద్ కేంద్రంగా నడిచింది. అయితే అప్పటి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అమరావతిలో కొత్త రాజధాని నగరాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్ 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ? పొరుగు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌ను నిర్వహించడం అసౌకర్యంగా భావించారు.కొత్త రాజధాని నగరం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా? చంద్రబాబు నాయుడు పరిపాలనను విజయవాడ - గుంటూరులోని కొన్ని ప్రాంతాలను ఎంచుకున్నారు. ఒక్క ఏడాదిలోనే అమరావతిలోని వెలగపూడిలో రాష్ట్ర సచివాలయాన్ని నిర్మించి, అక్కడ్నుంచే పాలన సాగించారు. ఆ తర్వాత రాష్ట్ర అసెంబ్లీని ఏర్పాటు చేయటంతో పాటు రెండేళ్ల తర్వాత హైకోర్టును కూడా అమరావతికి తరలించారు.ఆ తర్వాత? హైదరాబాద్ లో ఉన్న సచివాలయంలో ఇచ్చిన కొన్ని భవనాలను ఖాళీ చేసి ఏపీ ప్రభుత్వం?. తెలంగాణకు అప్పగించింది. కేవలం మూడు భవనాలు మాత్రమే ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇందులో చూస్తే ఆదర్శ్ నగర్‌లోని హెర్మిటేజ్ అధికారిక భవన సముదాయం, లక్డీ-కా-పూల్ వద్ద నేర పరిశోధన విభాగం భవనంతో పాటు లేక్ వ్యూ అతిథి గృహం ఉన్నాయి హైదరాబాద్ తెలంగాణకు ఏకైక రాజధానిగా హైదరాబాద్ అవతరించనుంది. 10 ఏళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలను స్వాధీనం చేసుకోవాలని మే 15న జరిగిన అధికారిక సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.తెలంగాణ సచివాలయంలోని సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ? ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ మూడు భవనాల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఇటీవలే లేఖ రాసిందని చెప్పారు. ఆంధ్రాలో శాశ్వత భవనాలను ఏర్పాటు చేసుకునే వరకు మరో సంవత్సరం పాటు ఉంచడానికి అనుమతించాలని అభ్యర్థించారని పేర్కొన్నారు. అద్దె చెల్లించేందుకు కూడా సిద్ధమని తెలిపిందని వెల్లడించారు.ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థనపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. "మే 20న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం చర్చకు రావాల్సి ఉంది, అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అంతర్ రాష్ట్ర విషయాలకు సంబంధించిన ఏ అంశాన్ని చర్చించవద్దని భారత ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దీంతో ఈ అంశంపై చర్చ జరగలేదు" అని సదరు అధికారి చెప్పారు.జూన్ 6వ తేదీన ఎన్నికోడ్ ను ఎత్తివేయనున్నారు. ఏపీలో కూడా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఏపీ అభ్యర్థనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తేలాల్సి ఉంది

# స్టూడెంట్స్ ఇళ్లకు ఆన్సర్ షీట్స్

**వరంగల్ :** కాకతీయ యూనివర్సిటీలో మరో బాగోతం బయట పడింది. వర్సిటీ పరీక్షల విభాగంలో డిగ్రీ సెమిస్టర్ పేపర్ల మూల్యాంకనం జరుగుతుండగా, కాసులకు కక్కుర్తి పడిన కొంతమంది దినసరి కూలీలు ఆ బండిల్స్ నుంచి ఆన్సర్ బుక్ లెట్స్ ను గుట్టుగా విద్యార్థులకు చేరవేశారు. సదరు విద్యార్థులు జవాబులు రాసిన అనంతరం వాటిని తిరిగి యథావిధిగా బండిల్స్ లోకి చేర్చారు. వారం రోజుల కిందట జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా, కాకతీయ యూనివర్సిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరీక్షల విభాగంలో పని చేస్తున్న దినసరి కూలీలను తొలగించి, రెండు రోజుల పాటు మూల్యాంకన ప్రక్రియ నిలిపివేశారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ 2, 4, 6వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షల నిర్వహణ అనంతరం విద్యార్థుల ఆన్సర్ బుక్ లెట్స్ అన్నింటినీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ కు తరలిస్తున్నారు. ఇదిలాఉంటే డిగ్రీ పూర్తి చేసే విద్యార్థుల సౌకర్యం కోసం ఆరో సెమిస్టర్ పేపర్ల మూల్యాంకనం ప్రారంభించారు. ఇప్పటికే ఆయా పరీక్షలు పూర్తి కావస్తుండగా, మే 23న జరిగిన ఓ ఘటన ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీని కుదిపేస్తోంది. వర్సిటీ పరీక్షల విభాగంలో దాదాపు 25 మంది దినసరి కూలీలుగా పని చేస్తుండగా, అందులో మాదాసి సునీల్, గడ్డం రాణా ప్రతాప్, నాసం శ్రీధర్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమాలకు తెరలేపారు. ఎవరికీ ప్రవేశం ఉండని మూల్యాంకన క్యాంప్ లోకి ఎంటర్ అవడంతో పాటు అందులో నుంచి కొన్ని ఆన్సర్ బుక్ లెట్స్ తీసుకుని బయటకు వచ్చారు.వాటిని ఆయా పేపర్ల విద్యార్థులకు చేరవేసి, వారు ఆన్సర్స్ రాసిన తరువాత వాటిని యథావిధిగా సంబంధిత బండిల్స్ లోకి చేర్చారు. ఆ ఘటన వారం రోజులకు మే 30వ తేదీన పరీక్షల విభాగం అడిషనల్ కంట్రోలర్ డా.తిరుమలదేవి సీసీ కెమెరాలు పరిశీలిస్తుండగా, గుర్తించి కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కంట్రోలర్ నరిసింహచారి, అడిషనల్ కంట్రోలర్ తిరుమలదేవి కాకతీయ యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఓ వైపు పోలీసులు విచారణ జరుపుతుండగా, కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఆరో సెమిస్టర్ ఆన్సర్ బుక్ లెట్ల మూల్యాంకనాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. వర్సిటీ పరీక్షల విభాగంలో పని చేస్తున్న మిగతా దినసరి కూలీలను తొలగించి, రెగ్యులర్ ఉద్యోగులకు విధులు కేటాయిస్తున్నారు. ఈ మేరకు రెండు రోజుల పాటు మూల్యాంకనం నిలిపి వేశారు. దీంతో సోమవారం మూల్యాంకన ప్రక్రియ తిరిగి మొదలు కానున్నట్లు తెలుస్తోంది.వర్సిటీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కేయూ పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే ముగ్గురూ కలిసి 50 ఆన్సర్ బుక్ లెట్స్ ను బయటకు తీసుకెళ్లి, మళ్లీ బండిల్స్ లోకి చేర్చారని ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. కాగా ఒక్కో పేపర్ కు సదరు సిబ్బంది ఐదు వేల రూపాయల నుంచి 10 వేల వరకు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలాఉంటే వారంతా కొన్నేళ్ల ఉంచి ఇదే పరీక్షల విభాగంలో పని చేస్తుండగా, ఇప్పటి వరకు ఎన్ని సార్లు ఇలా ఆన్సర్ బుక్ లెట్స్ మార్పిడి చేశారనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఆ ముగ్గురు సిబ్బంది కూడా వారికి తెలిసిన స్టూడెంట్స్, ఉద్యోగుల ద్వారానే ఈ బాగోతానికి తెరలేపినట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే వారు మార్చిన 50 బుక్ లెట్స్ లో అత్యధికంగా నగరంలోని ఓ బడా ప్రైవేటు కాలేజీకి చెందిన విద్యార్థులే ఉన్నట్లు తెలిసింది. వాస్తవానికి మూల్యాంకన క్యాంపులోకి సాధారణ వ్యక్తులకు అంత ఈజీగా ప్రవేశం ఉండదు. అలా గదిలోకి దినసరి కూలీలు ఈజీగా ఎంటర్ కావడం, బుక్ లెట్స్ మార్చడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షల విభాగంలోని కొందరు అధికారుల సహకారం కూడా వీరికి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పోలీసులు ఆ దిశగా కూడా ఆరా తీస్తున్నారు. పరీక్షల విభాగంలోని వాల్యుయేషన్ క్యాంప్ నుంచి పేపర్ బండిల్స్ లో ఆన్సర్ బుక్ లెట్స్ మార్చిన వ్యవహారం వర్సిటీలో హాట్ టాపిక్ గా మారగా, దీనిపై లోతుగా విచారించి బాధ్యులందరిపైనా తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

# బీజేపీకి మిత్రపక్షాలే మైనస్సా...

**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికలపై ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడయ్యాయి. మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగడతాయా లేదా అన్న చర్చను కాసేపు పక్కనపెడితే.. ఆదివారం అంచనాలు విడుదల చేసిన అన్ని సంస్థలు కేంద్రంలో "భారతీయ జనతా పార్టీ (ఃఏఖ)" సారథ్యంలోని "నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఔఆం)" విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. టీవీ9-పీపుల్స్ ఇన్‌సైట్, పోల్‌స్ట్రాట్ సంస్థతో కలిసి నిర్వహించిన సర్వే ప్రకారం ఎన్డీఏకు దాదాపు 350 సీట్లు వస్తాయని తేలింది. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. నితీష్ కుమార్, ఓం ప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీనమైన భాగస్వాములుగా మారారు.దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో, ఃఏఖ నేతృత్వంలోని ఔఆంకి 346 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 162 సీట్లు వస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో ఇతర పార్టీలకు 35 సీట్లు దక్కవచ్చని పేర్కొంది. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్లు పెరిగాయి. కానీ మిత్రపక్షాల సీట్లు తగ్గుతున్నాయి. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పనితీరు పేలవంగా ఉంది. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని అంచనాలు చెబుతున్నాయి.2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. టీవీ9-పోల్‌స్ట్రాట్ సర్వే ప్రకారం ఎన్డీఏకు 27 సీట్లు, విపక్ష కూటమికి 12 సీట్లు వస్తాయని తేలింది. మిగిలిన 1 స్థానం ఈ రెండు కూటముల్లో లేని పార్టీకి దక్కవచ్చు. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో, చీఫ్ చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది. బీహార్‌లో ఎన్డీయే నష్టపోతుంటే మిత్రపక్షాల పనితీరు లేకపోవడమే అందుకు కారణం. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, 2019 పోటీలో ఏఆజ సీట్లు తగ్గుతున్నందున బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలహీనమైన లింక్ అని రుజువు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీయూ 16 సీట్లు గెలుచుకోగా, ఈసారి కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఈ విధంగా జేడీయూ 9 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ ఒక సీటును కోల్పోతుండగా.. కూటమిలో మరో భాగస్వామిగా ఉన్న ఉపేంద్ర కుష్వాహా కూడా తన సీటును గెలుచుకోలేరని తేలింది. అలా మొత్తంగా బిహార్‌లో కూటమి స్కోరులో 11 సీట్లు తగ్గుతుండగా.. బీజేపీ స్కోరులో మాత్రం తేడా రావడం లేదు.బీహార్‌లో జేడీయూ సీట్లు తగ్గడం వల్ల నితీష్ కుమార్ ప్రస్తుత ఎన్డీయేలో బలహీనమైన భాగస్వామి అని, ఆయనపై ప్రజల్లో ఆగ్రహం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు సూచిస్తున్నాయి. తరచుగా అటూ ఇటూ కూటములు మారుతున్న నితీష్ కుమార్‌పై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారని అర్థమవుతోంది. ఇది తేజస్వి యాదవ్ విజయానికి దోహదం చేస్తోంది. ఫలితంగా విపక్ష ఇండి కూటమికి కూడా ప్రయోజనం కల్గిస్తోంది. బీజేపీకి రాజకీయ పునాది బలంగా ఉండడం, జాతీయస్థాయిలో మోదీ ప్రాభవం తగ్గకపోవడం వంటివి ఆ పార్టీ పోటీ చేస్తున్న అన్ని స్థానాల్లో గెలిపిస్తోందిబీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు రాజకీయంగా అతిపెద్ద దెబ్బ మహారాష్ట్రలో పడింది. టీవీ9-పీపుల్స్ ఇన్‌సైట్, పోల్‌స్ట్రాట్ సర్వే ప్రకారం మహారాష్ట్రలోని 48 లోక్‌సభ స్థానాల్లో ఎన్‌డీఏకు 22 సీట్లు, భారత కూటమికి 25 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇది కాకుండా ఒక సీటు ఇతరుల ఖాతాలోకి వెళ్లే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే ఎన్డీయే దాదాపు 19 లోక్‌సభ స్థానాలను కోల్పోతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈసారి, ఃఏఖ పాత మిత్రుడు ఉద్ధవ్ థాకరే ప్రతిపక్ష శిబిరంలో ఉన్నారు. ఆ లోటును భర్తీ చేయడంలో ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన చీలిక వర్గం, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ చీలికవర్గం సఫలం కాలేకపోయాయి. ఆ కారణంగా బీజేపీ సైతం ఆశించిన ప్రయోజనం పొందలేకపోయినట్టుగా అర్థమవుతోంది.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేసి, కూటమిగా గెలుపొందినప్పటికీ ఉద్ధవ్ ఠాక్రే విడిపోయి ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఈ పరిస్థితుల్లో గత ఐదేళ్లుగా మహారాష్ట్రలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతూ వచ్చాయి. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీలుగా ఉన్న శివసేన, ఎన్సీపీలు రెండు వర్గాలుగా చీలిపోయాయి. శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత మహారాష్ట్రలో జరుగుతున్న మొదటి ఎన్నికలు. చీలిక వర్గాలను తమతో కలుపుకున్న బీజేపీ, శివసేన లేని లోటును భర్తీ చేయాలనుకుంది. కానీ అది సాధ్యపడలేదని అర్థమవుతోంది. ఎన్డీయే హయాంలో మహారాష్ట్రలోని 48 స్థానాల్లో బీజేపీ 28 స్థానాల్లో, ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 15 స్థానాల్లో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 4 స్థానాల్లో, రాష్ట్రీయ సమాజ్ పక్ష్ ఒక స్థానంలో పోటీ చేశాయి. ఎగ్జిట్ పోల్ ప్రకారం, బీజేపీ తన కోటాలోని 28 సీట్లలో 18 మాత్రమే గెలుచుకోనుంది. షిండే వర్గానికి చెందిన శివసేన తన కోటాలోని 15 సీట్లలో 4 గెలుచుకుంటుంది. అజిత్ పవార్ ఎన్సీపీ ఖాతా తెరుచుకునేలా కనిపించడం లేదు. 2019తో పోలిస్తే, బీజేపీ 5 సీట్లు కోల్పోతోంది. షిండే, అజిత్ పవార్ ఏ విధంగానూ బీజేపీకి ప్రయోజనం చేకూర్చలేకపోయారు.విపక్ష ఇండి కూటమిలోని ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన (ఐఃఆ) 21 స్థానాల్లో పోటీ చేసి 14 సీట్లు గెలుచుకోనుందని సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ తన కోటాలోని 17 సీట్లలో 5, శరద్ పవార్ పార్టీ 10 సీట్లకు 6 సీట్లు గెలుచుకుంటున్నాయి. ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలు రెండూ లాభాల్లో ఉన్నాయి. బీజేపీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదాన్ని ఇచ్చినప్పుడు, మహారాష్ట్రలో తమకు 45 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని భావించింది. అయితే ఎగ్జిట్ పోల్ గణాంకాలు అంత ప్రోత్సాహకరంగా కనిపించడం లేదు. బీజేపీ ఏకనాథ్ షిండేకు ముఖ్యమంత్రి పదవిని అప్పగించి, అజిత్ పవార్‌ను డిప్యూటీ సీఎంను కూడా చేసింది, కానీ ఇద్దరు నాయకులు తమ చీలిక వర్గాలను బలోపేతం చేయలేకపోయారు. తమకు అంత పెద్ద పదువులు కట్టబెట్టిన బీజేపీకి ఏమాత్రం ఉపయోగపడలేకపోయారుకేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో 80 పార్లమెంట్ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి రాష్ట్రంలో బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఈసారి తన పొత్తుల పరిధిని పెంచుకుంది. ఎన్డీయేలోకి పశ్చిమ యూపీలో జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టున్న జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ , పూర్వాంచల్‌లో ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. అప్నాదళ్, నిషాద్ పార్టీలతో బీజేపీకి ముందు నుంచి పొత్తు కొనసాగుతోంది. ఎగ్జిట్ పోల్ ప్రకారం యూపీలో ఎన్డీయేకు 66 సీట్లు రాగా, భారత కూటమికి 14 సీట్లు రావచ్చని తేలింది. 2019తో పోల్చితే ఎన్డీయేకు రెండు స్థానాలు పెరుగుతున్నాయి. అప్నాదళ్ కూడా తన రెండు స్థానాల్లో విజయం సాధిస్తుండగా.. ఖీఒఆకి రెండు సీట్లు గెలవనుంది.బీజేపీ మిత్రపక్షం ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీ యూపీలో ఒక స్థానంలో పోటీ చేస్తుంది. ఘోసీ నియోజకవర్గం నుంచి ఆయన తన కుమారుడు అరవింద్ రాజ్‌భర్‌ను పోటీకి దింపారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, రాజ్‌భర్ తన కొడుకును గెలిపించేలా కనిపించడం లేదు. యూపీలో బీజేపీ క్లీన్‌స్వీప్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అది నెరవేరేలా కనిపించడం లేదు. ఇది మాత్రమే కాదు, ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన ప్రధాన ఓటు బ్యాంకైన రాజ్‌భర్ సామాజికవర్గంపై కూడా బలమైన పట్టును కొనసాగించలేకపోయారని అర్థమవుతోంది.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి.2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాలతో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుంది.

# గులాబీకి ఇలా.. అయిందీ...ఏటీ

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమ పార్టీ.. తెలంగాణ సాధన కోసమే ఆవిర్భవించిన పార్టీ. ఎవరు అవునన్నా.. కాదన్న బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఏర్పాటు చేకపోతే.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమయ్యేది కాదు. ఇందుకు గత చరిత్రే నిదర్శనం. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. 2014లో బీఆర్ఎస్‌ను గెలిపించారు. పార్టీ అధినేత, తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేశారు. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లినా.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలో ఉండాలని భావించారు. మరోమారు కేసీఆర్‌కు పట్టం కట్టారు. అయితే, రెండు పర్యాయాలు ప్రజలు ఇచ్చిన అధికారంతో కేసీఆర్ కుటుంబానికి అహంకారం తలకెక్కింది. ఎంతలా అంటే.. పదవి ఇచ్చిన ప్రజలనే శాసించే స్థాయికి.. తామే ఏం చేసినా చెల్లుతుంది.. తెలంగాణ ప్రజలు తాము ఏం చెప్పినా వింటారు అనేలా పరిస్థితి తయారైంది. ఈ అహంకారతోనే కేసీఆర్ గత మూడేళ్లుగా విర్రవీగారు. ముఖ్యమంత్రి పదవి దాటి ప్రధాని పీఠంపై కన్నేసే స్థాయికి పెరిగింది. ఈ క్రమంలోనే ఉద్యమ పార్టీ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చేలా చేసింది. పార్టీలో మార్పులు, ప్రభుత్వంలో నిర్ణయాలన్నీ ఏకపక్షమే.ఇక పెరిగిన సంపద, పదవులు, అహంకారంతో కేసీఆర్‌కు ప్రధాని పదవిపై ఆశ పుట్టింది. దీని కోసం పార్టీ పేరునే మార్చేశారు. ఇదే క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని తన దారికి తెచ్చుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మోదీతో గిచ్చి కయ్యాం పెట్టుకున్నారు. ఏకంగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను జైల్లో పెట్టేందుకు వ్యూహరచరన చేశారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలు బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్న విషయం తెలుసుకుని వారి ఫోన్లు ట్యాప్ చేసి బీఎల్.సంతోష్‌ను జైల్లో పెట్టేందుకు దుస్సాహసానికి ఒడిగట్టారు. ఈ విషయాన్ని ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన రాధాకిషన్‌రావే స్వయంగా తన వాగ్మూలంలో వెల్లడించారు.కేసీఆర్ ఈ దుస్సాహసానికి కారణం కూడా ఉంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కేసీఆర్ కూతురు ఉన్నట్లు ఈడీ గుర్తించింది. దీంతో ఆమె అరెస్టు కాకుండా ఉండేందుకు, అందే సమయంలో కేంద్రంలో బీజేపీని దెబ్బతీసేందుకు ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా తెలంగాణ పోలీసులతో బీజేపీ నేత అరెస్టుకు ప్లాన్ చేశారు. ఈమేరకు తెలంగాణ పోలీసులను ప్రత్యేక విమానంలో ఢిల్లీకి కూడా పంపించారు. కోర్టు స్టేతో అరెస్ట్ ఆగింది. తర్వాత బీజేపీ గేమ్ స్టార్ట్ చేసింది. దీంతో కవిత జైలుకు వెళ్లడంతోపాటు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కారణమైంది. ఇప్పుడు పార్టీ సంక్షోభం ఎదుర్కొంటుంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీనికంతటికీ కారణం.. కేసీఆర్ బీజేపీ నేత బీఎల్. సంతోష్‌ను అరెస్ట్ చేయాలని చూడడమే.అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ ఓడినా మంచిదే కానీ, బీఆర్ఎస్ గెలవ కూడదు అన్న లక్ష్యంతో బీజేపీ అధిష్టానం పనిచేసింది. బండి సంజయ్ నేతృత్వంలో ఆ పార్టీ ఎన్నికలకు వెళ్లి ఉంటే.. గెలుపు ఖాయమయ్యేది. కానీ, ఎక్కడో అనుమానం ఉండడంతో తాము ఓడినా మంచిదే కానీ బీఆర్ఎస్ గెలవ కూడదన్న లక్ష్యంతో బీజేపీ పనిచేసింది. ఇదే కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది.

బీఆర్ఎస్‌ను గద్దె దించింది. బీజేపీ గట్టిగా పోరాడితే రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలుతాయని గులాబీ బాస్ భావించారు. హంగ్ ప్రభుత్వ ఏర్పడుతుందని, కాంగ్రెస్‌తో కలిసి సర్కార్ ఏర్పాటు చేయవచ్చని లెక్కలు వేసుకున్నారు. కానీ, అది ఫలించకుండా బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదిపింది. కిషన్‌రెడ్డిని తెలంగాణ అధ్యక్షుడిని చేయడం ద్వారా రేసు నుంచి తప్పుకున్నట్లు సంకేతాలు ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటర్లు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపారు. తర్వాత కవితను తిహార్ జైలుకు పంపింది. తమ జోలికి వస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో కేసీఆర్‌కు ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత కేసీఆర్ అసలు పరీక్ష ఎదుర్కోనాల్సి ఉంటుంది

# కరీంనగర్‌లో ఏఐతో ప్రచారం

**కరీంనగర్ :** విద్యా సంవత్సరం ఆరంభానికి సమయం దగ్గరపడింది... పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల మధ్య అడ్మిషన్ ల పోటీ జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్ లు బడిబాట చేపట్టి అడ్మిషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు.సర్కార్ బడిలో చేరితో అన్ని ఫ్రీ అంటు టీచర్లు ఇంటింటికి తిరిగి పిల్లలను బడిలో చేర్పించే పనిలో నిమగ్నంకాగ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొందరు టీచర్లు అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) యాంకర్ ద్వారా ప్రచారం సాగిస్తున్నారు.ప్రస్తుతం ప్రతిఇంటా స్మార్ట్ ఫోన్ లు ఉండడంతో సోషల్ మీడియా ద్వారా ఏఐ తో సర్కార్ బడిలో చేరితే ఏలాంటి ప్రయోజనాలు ఉంటాయో వివరిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం ఇద్దరు టీచర్లు ఏఐ తో ప్రచారం సాగిస్తు అందరిని ఆకట్టుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ షరీఫ్ అహ్మద్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి ప్రమోషనల్ వీడియోను రూపొందించారు. బడిబాటలో బాగంగా తమ బడిలో చేరాలని ప్రచారం సాగిస్తున్నారుపాఠశాల పరిసరాలు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఏఐ యాంకర్ ద్వారా వీడియో తయారు చేసి ప్రచారం చేస్తున్నారు. సర్కార్ బడిలో చేరితే ఫీజులు ఉండవు...అడ్మిషన్ టెస్ట్ లేదు... ఉచితంగా విద్యా, ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్క లు అందజేయడం జరుగుతుంది.అడ్మిషన్ పీజలు ఉండవు.. రెండు జతల స్కూల్ డ్రెస్ ఇవ్వడం జరుగుతుంది. మద్యాహ్నం బొజనం పెట్టడం జరుగుతుందని, ఆహ్లాదకరమైన వాతావరణంలో క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాబోధన అందించడం జరుగుతుందని, విద్యార్థుల సంక్షేమం కోసం పాటు పడుతోందిని ఏఐ యాంకర్ ద్వారా చెప్పించి ప్రచారం చేస్తున్నారు.బడిబాటతో గ్రామంలో పర్యటించి పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి వెళ్ళి అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడంతోపాటు ఏఐ ద్వారా ప్రచారం చేయడం గ్రామస్థులను ఆకట్టుకుంది. సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకని ప్రజలకు సర్కార్ బడిని మరింత చేరువయ్యేలా ఏఐ ద్వారా ప్రచారం చేస్తున్నానని ఏఐ వీడియో రూపొందించిన హిందీ టీచర్ షరీఫ్ అహ్మద్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం వట్టెంల హైస్కూల్ హెడ్ సూర్యనారాయణ సైతం స్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేకంగా ఏఐ ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఏడాది సెంచరి అడ్మిషన్ల రికార్డు సృష్టించాలని ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.మ్యాథ్స్ టీచర్ అయినప్పటికీ సాంకేతికపై పట్టు సాధించి వినూత్న ప్రచారంతో అందరిని ఆకట్టుకుంటున్నారు. వట్టెంలా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల ఎలాంటి సౌకర్యాలు వివరిస్తారో తెలియజేస్తూ ఏఐ యాంకర్ తో చెప్పించారు. డిజిటల్ విద్యాబోధన కూడా సాగుతున్న వట్టెంల పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారైందని వివరించే ప్రయత్నం చేశారు.కంప్యూటర్లు కూడా పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం విద్యతో పాటు ఉచితంగా మద్యాహ్న భోజనం అమలు చేస్తోందని, ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ కూడా ఇస్తోందని వివరించారు. ఏఐ యాంకర్ గా తయారు చేసిన వీడియోను వట్టెంలతో పాటు సమీపంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయిస్తున్నారు.సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వట్టెంల ప్రభుత్వ పాఠశాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే మేలన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్న సంకల్పంతోనే ఏఐ టెక్నాలజీని వినియోగించానని సూర్యనారాయణ తెలిపారు.ప్రస్తుతం ఇద్దరు టీచర్లు ఏఐ ద్వారా సర్కార్ బడిలో అడ్మిషన్ లను పెంచే ప్రక్రియ చేపట్టిన విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మరికొందరు టీచర్లు అదే పనిలో నిమగ్నమయ్యారు. తమకున్న సాంకేతిక పరిజ్ఞాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏఐ యాంకర్ ద్వారా ప్రచారానికి శ్రీకారం చుట్టారు.అందుబాటులోకి వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంజలిజెన్స్ ద్వారా ప్రచారం సాగించడం ద్వారా చదువురాని గ్రామీణ ప్రాంత పేరెంట్స్ సైతం అర్థం చేసుకుని పిల్లలను సర్కార్ బడిలో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. ఏఐ యాంకర్ ద్వారా ప్రచారమే కాదు రాబోయే రోజుల్లో పాఠాలు సైతం బోదిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. అలా అయితే సర్కార్ బడిలో టీచర్ల కొరత తీరినట్లేనని జనం భావిస్తున్నారు.

# అందరి దృష్టి హిందూపురం పైనే

**అనంతపురం :** అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గంపై అందరి దృష్టి ఉంది. టీడీపీ ఏర్పాటు తర్వాత అక్కడ మరో పార్టీ గెలవకపోవడం ఓ కారణం అయితే నందమూరి బాలకృష్ణ మూడో సారి గెలిచేందుకు ప్రయత్నించడం మరో కారణం. ఎలాగైనా కంచుకోటను బద్దలు కొట్టాలని వైసీపీ ప్రయత్నించింది. అందుకే గెలుపెవరిది.. పోలింగ్ సరళి ఎవరికి అనుకూలంగా అన్నది ఆసక్తికరంగా మారింది. హిందూపురంలో ఎవరికి వారు గెలుపు తమదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ కొన్ని నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టిని సారించింది. అందులో హిందూపురం ఒకటి. 40 ఏళ్ల నుంచి ఒకే పార్టీ గెలుస్తూ వస్తుంది.. ఇప్పుడు అందరి కళ్ళు హిందూపురం నియోజకవర్గ ఫలితాలపైనే ఉన్నాయి. 40 ఏళ్లుగా హిందూపురంలో తెలుగుదేశం జెండానే ఎగురుతూనే ఉంది. ఇప్పటికే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెడ్డి సార్లు హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా హిందూపురం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆయనే బరిలో నిలిచారు. ఈసారి ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొడతానని బాలయ్య ధీమా వ్యక్తం చేస్తున్నారు. అటు వైసిపి కూడా ఈసారి హిందూపురంలో ఎట్టి పరిస్థితిలో జెండా ఎగరవెయ్యాలనికృత నిశ్చయంతో ఉంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి తన అభిమాన నటుడు బాలకృష్ణని ఈసారి ఓడించి హిందూపురం నియోజకవర్గం లో వైసిపి జెండా ఎగరాల్సిందే అన్న పట్టుదలతో ఉన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి హిందూపూర్ లో ఇప్పటివరకు వేరే పార్టీ అక్కడ గెలిచింది లేదు. హిందూపూర్ మొదటి నుంచి టిడిపికి కంచుకోట... దీంతో గతంలో ఇతర పార్టీలు హిందూపూర్ లో గెలుపు పై పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. బాలకృష్ణ కు పోటీగా వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా కురుబ దీపిక రెడ్డి హిందూపురం నుంచి బరిలోకి దిగారు. నువ్వా నేనా అన్నట్లు హిందూపురంలో పోటా పోటీగా వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి వేవ్ నడిచిన.. హిందూపూర్ లో బాలకృష్ణ 2014లో వచ్చిన మెజార్టీ కంటే... ఎక్కువగానే 2019 లో తెచ్చుకుని గెలుపొందారు. దీంతో వైసిపి అధిష్ఠానం ఈసారి బాలకృష్ణ పై పోటీకి బీసీ మహిళను రంగంలోకి దించింది.

బాలకృష్ణ వర్సెస్ బీసీ మహిళ నినాదంతోనే వైసిపి విస్తృతంగా ప్రచారం చేసింది. 2014లో వచ్చిన మెజారిటీ కంటే 2019లో ఎక్కువ మెజార్టీ తెచ్చుకున్న బాలకృష్ణ... మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా 2019లో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ తెచ్చుకొని హ్యాట్రిక్ కొడతారని తెలుగు తమ్ముళ్లు ధీమాతో ఉంటే.... బాలయ్య హ్యాట్రిక్ కు బ్రేక్ వేసి... 40 ఏళ్ల టిడిపి కంచుకోటలో వైసిపి జెండా ఎగరవేస్తామని జోస్యం చెబుతున్నారు వైసిపి నాయకులు. ఇంతకీ హిందూపురం ఓటర్లు బాలయ్య హ్యాట్రిక్ కు ఓటు వేశారా.. లేక హిందూపురంలో కొత్త జెండాను ఎగరేస్తారా అన్నది మరో నాలుగు రోజుల్లో తేలిపోనుంది.

# 100 డేస్.. ఫ్యూచర్ ప్లాన్

**న్యూఢిల్లీ :** లోక్ సభ ఎన్నికలు, కన్యాకుమారి పర్యటన తర్వాత ప్రధాని మోదీ తిరిగి అధికారిక సమావేశాలతో ఆదివారం బిజీ బిజీగా గడిపారు. మూడో సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ 100 రోజుల్లో చేయాల్సిన కార్యక్రమాలు సహా.. దేశంలోని హీట్ వేవ్ పరిస్థితులపై మోదీ కీలక చర్చలు జరపనున్నట్లు సమాచారం.లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జూన్ 1న ముగిసింది. అయితే పోలింగ్ ముగిసిన రోజు సాయంత్రం పలు న్యూస్ చానళ్లు, వివిధ సంస్థలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను విడుదల చేశాయి.

వాటిలో దాదాపు అన్ని సర్వేలు లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. అయితే ఆదివారం మోదీ చేపట్టనున్న సమావేశాల్లో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేయాల్సిన పనులపై నేతలతో చర్చలు జరపనున్నారుజూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం కాగా.. ఈ నేపథ్యంలో జరిగే వార్షిక ఈవెంట్ సెలబ్రేషన్స్ గురించిన పలు నిర్ణయాలను మోదీ తీసుకోనున్నట్లు సమాచారం.భూమి పునరుద్ధరణ, డిసెర్టిఫికేషన్, కరువు థీమ్ తో ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరగనుంది. ఈవెంట్ కు సంబంధించిన పలు ఏర్పాట్లపై మోదీ చర్చించనున్నట్లు సమాచారం.ఈ విధంగానే లోక్ సభ ఎన్నికల ప్రచారం ప్రారంభం కాకముందు సీనియర్ నేతలతో మోదీ చర్చించారు. మోదీ 3.0కు సిద్ధంగా ఉండాలని.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి 100 రోజుల్లో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అందుకు తగ్గట్టుగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఫలితాలు వెలువడిన తర్వాత మోదీ మరోసారి అధికారంలోకి వస్తే ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# క్రికెట్ మించి బెట్టింగ్స్

**తిరుపతి :** నిన్నటి వరకు క్రికెట్ సాగింది... నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. వీటిని అందరూ చూసారు.. మరి వీటిని ఆసరాగా చేసుకుని బెట్టింగ్ లకు తెర తీశారు పంటర్లు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలకు సంబంధించి ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయి అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. జూన్ 4వ తేదీన విలువడివి ఫలితాలకు సంబంధించి వందల కోట్లు ఖర్చుపెట్టిన అభ్యర్థులు ఎవరు గెలుస్తారో ఎవరు మునుగుతారో ప్రజల నిర్ణయం ఎటు వైపు అనేది తేలిపోయింది. రాజకీయ నాయకులు కావడంతో నాయకులు, పార్టీలో పెట్టిన ఖర్చు సంగతి అటు ఉంచితే... వీటిపై ఆధారపడి బెట్టింగ్ రాయుళ్లు చేస్తున్న పందాలు ఎన్నికల ఖర్చు మించి పోతుంది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలువురు ముఖ్య నాయకులు ఉన్నారు. కుప్పం, పుంగనూరు, నగరి, చంద్రగిరి, చిత్తూరు, తిరుపతి ఇలా 14 నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ లు జోరుగా సాగుతున్నాయి. ఈ బెట్టింగ్ ల వెనుక రాజకీయ నాయకులు, వారి బంధువులు కీలకంగా ఉన్నారని సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఏ పార్టీ ఎన్ని సీట్లు సాధిస్తుందనేది అందరికి ఉన్న ఆసక్తి. దీని పైన భారీగా బెట్టింగ్ లు సాగుతున్నాయి. కొన్ని స్థానాల పైన అయితే 1కి 5 రెట్లు అధికంగా కూడా బెట్టింగ్ సాగుతుంది. మరో వైపు బెట్టింగ్ వేస్తున్న వారిలో అధిక శాతం పార్టీల పైన ప్రభుత్వం ఏర్పాటు చేసే నాయకులపై వేస్తున్నారు. ఆ తర్వాత నాయకులు పైన... ఎంత మెజారిటీ... ఏ మండలం నుంచి ఎంత మెజారిటీ ఇలా వివిధ రకాల బెట్టింగ్ లు సాగుతున్నాయి. ఐపీఎల్ సీజన్ ప్రారంభం నుంచి ముగింపు వరకు జోరుగా బెట్టింగ్ లు సాగాయి. ఇప్పుడు జూన్ 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాల పై జరుగుతున్న బెట్టింగ్ పై పోలీసుల నిఘా కొరవడిందని స్పష్టమవుతోంది.

బెట్టింగ్ లు జరుగుతున్నాయని... ఎవరు నిర్వహిస్తారో కూడా తెలుసు... ఆన్ లైన్ విధానం లో జరుగుతున్న బెట్టింగ్ లను ఎలా కాని పెట్టాలో తెలుసు కాని ఇప్పటి వరకు పోలీస్ శాఖ ఎక్కడా బెట్టింగ్ ల పై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎన్నికల విధులకు అందరిని కేటాయించామని పోలీస్ అధికారులు చెబుతున్న కోట్లాది రూపాయల చేతులు మారే బెట్టింగ్ ల పై ఎందుకు దృష్టి సారించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొందరు అంచనా ప్రకారం సుమారు రూ.50కోట్ల పైన బెట్టింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.బెట్టింగులు కట్టే విషయంలో రాజకీయ పార్టీల నాయకులు కూడా తగ్గడం లేదు. కొంత మంది ఖర్చులను వెనక్కి తెచ్చుకోవడానికి ప్రత్యర్థులు గెలుస్తారని కాస్తున్నారు. ఒక వేళ పందెం ఓడిపోయినా తమ పార్టీ అధికారంలోకి వస్తే అంతకంత సంపాదించుకోవచ్చని ఆలోచన చేస్తున్నారు.

# కడపలో తేడా కొట్టినట్టు.. ఉందే

**కడప :** ఎగ్జిట్ పోల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి గాలి వీస్తోందని వెల్లడయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే బీజేపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు మొత్తం ఇరవై ఐదు సీట్లను స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కూడా అదే చెప్పారు. అయితే చాలా మంది కడప లోక్ సభ సీటులో వైఎస్ఆర్‌సీపీని ఎవరూ ఓడించలేరని భావిస్తున్నారు. కానీ ఏబీపీ-సీఓటర్ ఎగ్జిట్ లో భిన్నమైన ఫలితం వస్తోంది. కూటమికి 21 నుంచి 25 సీట్లు వస్తాయని ఏబీపీ - సీఓటర్ ఎగ్జిట్ పోల్ తేల్చింది. వైఎస్ఆర్‌సీపీ కి సున్నా నుంచి నాలుగు సీట్లలో చాన్స్ ఉంది. అంటే నాలుగు సీట్లలో మాత్రమే గట్టి పోటీ ఇస్తోంది.ఆ నాలుగు సీట్లలో కడప నియోజకవర్గం కూడా ఉండి ఉండవచ్చు. కడప ఇలా రిస్క్ లో పడటానికి కారణం ఎవరో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు షర్మిల అని. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలిగా అడుగు పెట్టిన ఆమె.. ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా బాధ్యతలు తీసుకున్నారు. విస్తృతంగా పర్యటించారు. కడప లోక్ సభకు పోటీ చేశారు. కొంగు చాపి న్యాయం చేయాలని ప్రజల్ని అడిగి సెంటిమెంట్ రాజకీయాలు చేశారు. షర్మిల దూకుడుగా చేసిన రాజకీయాల వల్ల కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ 3.3 శాతానికి చేరుకుంటుందని స్పష్టమయింది. గత ఎన్నికల్లో ఇది ఒక్క శాతం కూడా లేదు. కాంగ్రెస్‌కు పెరిగిన ప్రతి ఒక్క ఓటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అవుతుంది. ఎందుకంటే వైసీపీ ఓటు బ్యాంక్ మొత్తం కాంగ్రెస్ పార్టీదే. దళితులు, ముస్లింలు , గిరిజనుల్లో ఈ సారి కొంత కాంగ్రెస్ వైపు మళ్లినట్లుగా కనిపిస్తోంది. ఇది వైసీపీని భారీగా దెబ్బతీస్తున్నట్లుగా చెబుతున్నారు. షర్మిల భర్త అనిల్ కుమార్ కు క్రైస్తవ వర్గాల్లో ఉన్న నెట్ వర్క్ కూడా ఇందుకు ఉపయోగపడిందని అనుకోవచ్చు.కడప లోక్ సభ నియోజకవర్గంలో షర్మిల కూడా గట్టి పోటీ ఇచ్చారు. ఆమెకు ఆ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో భారీగా ఓట్లు పోలయ్యాయని ఎగ్జిట్ పోల్ అంచనాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. షర్మిల గెలవలేకపోవచ్చు కానీ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా నష్టం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. మరో వైపు ఏపీలో ఎన్నికల ఫలితాలపై గతంలో ఎన్నడూ లేనంత ఉత్కంఠ నెలకొంది. నువ్వా నేనా అన్నట్టుగా నేతలు పోటీ పడటమే ఇందుకు ప్రధాన కారణం. పోలింగ్ ముగిసిన వెంటనే విజేతలు ఎవరనే దానిపై మొదలైన సస్పెన్స్.. ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎగ్జిట్ పోల్స్‌తో దీనిపై ఓ స్పష్టత వస్తుందని భావించినా.. అందులోనూ సేమ్ సీన్ కనిపించడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. పలు ఎగ్జిట్ పోల్స్ వైసీపీదే విజయం అంటుంటే.. మరికొన్ని మాత్రం ఏపీలో కింగ్ కూటమే అని అంచనా వేశాయి. దీంతో గత 20 రోజులుగా ఫలితాలపై కొనసాగుతున్న ఉత్కంఠ మరింత పెరిగింది.వాస్తవానికి ఎగ్జిట్ పోల్స్‌తో వాస్తవ ఫలితాలు అంచనా వేయొచ్చని విశ్లేషకులతో పాటు ప్రధాన పార్టీల నాయకులు భావించారు. అయితే క్లారిటీ ఇవ్వాల్సిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నేతలను మరింత టెన్షన్ పెడుతున్నాయి.

భిన్నమైన అంచనాలు ప్రకటించిన ఎగ్జిట్ పోల్స్ రాజకీయ పార్టీ శ్రేణులను కన్ఫ్యూజన్‌లో పడేశాయి. తమకు అనుకూలంగా ఉన్న ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయని.. ప్రత్యర్థులకు అనుకూలంగా ఉన్న ఎగ్జిట్ పోల్స్ ఫేక్ అంటూ నేతలు విమర్శలు గుప్పించారు.ఎగ్జిట్‌పోల్స్ గందరగోళంగా ఉన్నాయి.. లోకల్ సర్వేలు తమకు పాజిటివ్‌గా ఉన్నాయంటోంది వైసీపీ. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ తమకే అనుకూలంగా ఉన్నాయి.. అధికారం తమదే అని కూటమి పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తమకు అనుకూలంగా ఉన్నాయని ఎవరికి వారు ప్రకటించుకుంటున్నారు. అందుకు కారణాలు కూడా విశ్లేషిస్తున్నారు. మొత్తంగా ఎగ్జిట్ పోల్స్‌తో ఓ అంచనా వస్తుందని భావించిన నేతలు, పార్టీలకు మరింత టెన్షన్ పెరిగింది.

# పోలీస్ శాఖకు గుణపాఠం... నేర్పిన ఏవీబీ

**విజయవాడ :** పోలీస్ శాఖలో ఎవరైనా రిటైర్మెంట్ తీసుకుంటే వారికిచ్చే గౌరవం అంతా ఇంతా కాదు. తోటి సిబ్బంది, అధికారులు గౌరవప్రదమైన వీడ్కోలు చెబుతారు. కానిస్టేబుల్ అయినా, ఎస్సై అయినా, ఆ పై స్థాయి అధికారి అయినా ఒకే రకంగా ట్రీట్ చేస్తారు. స్వయంగా పదవీ విరమణ పొందిన అధికారిని ఇంటికి తీసుకెళ్తారు.ఆత్మీయ సత్కారం చేస్తారు.సొంత డబ్బులతో విందు ఏర్పాటు చేస్తారు.కానీ ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో కనీస గౌరవం ఇవ్వలేదు. కనీసం ఆయనకు శుభాకాంక్షలు చెప్పేవారు కూడా లేకుండా పోయారు.అయితే ఈ పరిస్థితికి వైసీపీ సర్కార్ కారణమని పోలీస్ శాఖలో బలమైన చర్చ నడుస్తోంది.పోలీస్ శాఖలో ఇప్పటివరకు ఒక సంప్రదాయం నడిచేది. డిపార్ట్మెంట్లో ఎవరైనా పదవీ విరమణ పొందితే.. ప్రత్యేకంగా ఒక వాహనాన్ని అలంకరిస్తారు. ఆ వాహనానికి తాళ్లు కట్టి.. స్థాయిని బట్టి కిందిస్థాయి సిబ్బంది లాగుతూ ఆయన ఇంటికి తీసుకెళ్తారు. అక్కడే ఆత్మీయ సభను ఏర్పాటు చేస్తారు. అనంతరం అధికారులు, సిబ్బంది సామూహిక విందు చేస్తారు. కానీ ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో ఇవేవీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆయన కింద వేలాదిమంది సిబ్బంది పనిచేశారు.కీలక కేసులు చేదించి ఆయనతో అభినందనలు అందుకున్న వారు కూడా ఉన్నారు.ఆయన సహచరుల గురించి చెప్పనవసరం లేదు. కానీ ఒక్క ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమల తప్పించి.. ఆయనతో పనిచేసిన ఏ ఒక్క అధికారి వచ్చి శుభాకాంక్షలు తెలపలేదు. ఒక అయిదారుగురు సిబ్బంది వచ్చి భుజాలపై ఎత్తుకొని మాత్రమే సాగనంపారు.అయితే పోలీస్ శాఖలో ఏబీ వెంకటేశ్వరరావుకు జరిగిన అవమానం ఒక గుణపాఠమే. గత ఐదు సంవత్సరాలుగా ఏబీ వెంకటేశ్వరరావును వైసీపీ సర్కారు వెంటాడింది. న్యాయస్థానాలు, క్యాట్ ఆదేశాలను సైతం తుంగలో తొక్కింది. చివరకు ఏబి వెంకటేశ్వరరావును ఎవరెవరు కలుస్తున్నారో నిఘా పెట్టింది. ఈ కారణంగానే ఆయనను కలిసేందుకు ఏ పోలీస్ అధికారి ఆసక్తి చూపలేదు.

ఒకవేళ ఆయనపై అభిమానం ఉన్నా.. కలిసిన తరువాత ఎదురయ్యే పరిణామాలు వారికి తెలుసు. అందుకే ఏబీ వెంకటేశ్వరరావుకు అవమానకర రీతిలో వీడ్కోలు జరిగింది. అయితే గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ సర్కార్ పై మొండి పట్టుదలతో పోరాడారు వెంకటేశ్వరరావు. చివరకు అనుకున్నది సాధించారు. పోలీస్ డ్రెస్ లోనే పదవీ విరమణ పొందారు. అంతకంటే గౌరవం ఇంకా ఏమి ఉంటుందని.. ప్రభుత్వం ఎంత అగౌరవపరిచినా.. ఆత్మవిశ్వాసంతో అడుగు వేశానని ఏబి వెంకటేశ్వరరావు భావోద్వేగంతో ప్రకటన చేశారు. మొత్తానికైతే ఏబి వెంకటేశ్వరరావు ఉదంతం పోలీస్ శాఖకు ఒక గుణపాఠమే.

# షాక్ ఇస్తున్న వైసీపీ లెక్కలు

**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ నాయకులు కొందరు విచిత్రమైన పరిస్థితి అనుభవిస్తున్నారట. పోటా పోటీగా సై అంటే సై అనేలా సాగినా ఎన్నికలలో అత్యంత కీలమైన పోల్ మేనేజ్‌మెంట్‌లో సూపర్ సక్సెస్ అయ్యామని భావించిన నేతలకు పోలింగ్ తరువాత బూత్‌ల వారీగా ఓటింగ్ శాతంపై చేపట్టిన లెక్కలు షాక్ ఇస్తున్నాయంట. ఓటింగ్ అప్పుడు పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా చేసామనుకున్న అభ్యర్థులు అందులో జరిగిన లొసుగులు బయటకు రావడంతో తెగ ఆందోళన చెందుతున్నారంట.ఎన్నికల ముందు అసంతృప్తి గా కొందరు ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు చేతివాటం గట్టిగానే చూపించారని అభ్యర్థుల సమీక్షల్లో వెల్లడైందంటున్నారు. అసంతృప్తితో ఉన్న నేతలను ఎన్నికల ముందు వారిని బుజ్జగించి, బతిమాలి నయానో, భయానో వారి ఎన్నికలకు సిద్ధం చేశామనుకుంటే చివరికి ఇలా చేస్తారా అంటూ కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు రగిలిపోతున్నట్లు తెలిసింది. ఆ కుచ్చుటోపీలు పెట్టిన పరిస్థితి ముఖ్యంగా కుప్పం, నగరి, కాళహస్తి, పలమనేరు, సత్యవేడు, జీడినెల్లూరు, పూతలపట్టు, తంబళ్ళపల్లె , మదనపల్లెలో బాగా ఎక్కువ జరిగినట్లు అధికార పార్టీ శ్రేణులు అంటున్నాయి.కుప్పంలో చంద్రబాబుకు చెక్ పెట్టి ఎలాగైనా గెలవడానికి వైసీపీ అక్కడ ఓటుకు నాలుగు వేల వరకు ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఎన్నికల ముందు వరకు అక్కడి వైసిపిలో గ్రూపులుగా విడిపోయిన నేతలు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఎమ్మెల్సీ భరత్‌కు వ్యతిరేకంగా పనిచేశారు.. అ గొడవలను మంత్రి పెద్దిరెడ్డి చక్కదిద్దారు. దాంతో తిరిగి యాక్టివ్ అయిన అసంతృప్తి నేతలు పోల్ మేనేజ్‌మెంట్ సమయంలో చేయాల్సిన పనిని పూర్తిస్థాయిలో చేయకుండా.. యాండ్ ఇచ్చారన్న టాక్ వినిపిస్తోంది. గత కొన్నేళ్ళుగా పనులు లేకుండా .. చేసిన పనులకు బిల్లులు రాకుండా ఉన్న కొందరు నేతలు.. పోల్ మేనేజ్‌మెంట్ లో చేయాల్సిన ఖర్చు పూర్తి స్థాయిలో చేయకుండా సొంత మేనేజ్‌మెంట్ చూసుకున్నారంట.నగరిలో ఓటుకు రెండువేల వరకు ఇవ్వడానికి మంత్రి రోజా టీం పార్టీ నేతలకు నోట్ల కట్టలు పంచిపెట్టిందంట. అది కూడా పూర్తి స్థాయిలో ఓటర్లకు చేరలేదన్నసమాచారంతో మంత్రి రోజా ఫైర్ అవుతున్నారంట. ఎందుకు చేయలేదని లెక్కలు చెప్పాలని ఆమె నిలదీస్తుండటంతో కొందరు నేతలు సీన్‌లో లేకుండా మాయమై పోయారంట. అసలే పార్టీలో మంచి పట్టున్న అసంతృప్తి నేతలు పోలింగ్ ముందు పార్టీ మారడంతో ఢీలా పడిన రోజా టీం తాజాగా నమ్ముకున్న వారే టోపీ పెట్టడంతో దిక్కుతోచని స్థితిలో పడిందంటున్నారు.పలమనేరులో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటేగౌడాకు స్థానిక నేతలు ఇలానే షాక్ ఇచ్చారట. అనుకున్నంతగా స్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్ జరగలేదని తెలిసి ఆయన నీరస పడిపోయారంట.తాను పంచిన మొత్తానికి ఓటర్లకు చేరిన అమౌంట్‌కు పొంతన కుదరక తలపట్టుకుని వాపోతున్నారంట.ఇక కాళహస్తిలో బియ్యపు మధుసుధన్ రెడ్డి, తంబళ్ళపల్లెలో ద్వారకానాథ్‌రెడ్డికి స్థానిక నేతలు హ్యాండ్ ఇచ్చి సొంత ఇళ్లులు చక్కపెట్టుకున్నారని తేలిందంట.తిరుపతి , చంద్రగిరి, పుంగనూరు, పీలేరులో మాత్రమే వైసీపీ అభ్యర్థుల మేనేజ్‌మెంట్ సక్రమంగా నడిచిందంటున్నారు. అక్కడి అభ్యర్థులు నమ్ముకున్న వారు పూర్తి స్థాయిలో అనుకున్న విధంగా ఖర్చు పెట్టారట. డినెల్లూరు, సత్యవేడు, పూతలపట్టుల్లో అభ్యర్థులను అక్కడి వైసీపీ శ్రేణులు దారుణంగా మోసం చేశాయని వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నిజానికి జిల్లా వ్యాప్తంగా వైసిపినే ఓట్ల కోసం ఎక్కువ ఖర్చుపెట్టిందంటున్నారు. డీపీ అందులో సగమే ఖర్చు చేసిందంట. టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా జరిగితే .. వైసిపి అసంతృప్తి కేడర్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారనే సమాచారం. కౌంటింగ్ టైం దగ్గర పడిన తరుణంలో వైసీపీ అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందటఅలాంటి వారిని కొన్నిచోట్ల లెక్కలు తీసి ప్రశ్నిస్తే.. తాము నగదు పంచామని తమని అనుమానించడం ఏంటని సదరు లోకల్ లీడర్లు ఎదురు తిరుగుతున్నారంట. దాంతో సదరు కేండెట్లు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తేలు కుట్టిన దొంగల్లా ఉండిపోతున్నారంట.

ఎన్నికల ముందు వరకు అసంతృప్తి గా నేతలను దారికి తెచ్చుకుని ఎన్నికలకు వెళితే చివరి సమయంలో ఇలా షాక్ ఇచ్చారని తెగ ఇదై పోతున్నారంట. అయితే అలా సెల్ఫ్ మేనేజ్‌మెంట్ చూసుకున్న నేతలు మాత్రం ఐదేళ్ళు తమకు పట్టించుకోలేదు కాబట్టే కొంత సైడ్ వేశామని.. ఇప్పుడు గెలిపిస్తే మరో అయిదేళ్లు తమను పట్టించుకోరు కాబట్టే అలా చేసినట్లు బహిరంగంగానే చెబుతున్నారు. మొత్తానికి అసమ్మతి నేతలు, అసంతృప్తితో ఉన్న నేతలు సరైన టైం చూసి ఇలా చేయడం. పార్టీకి ఎంత డ్యామేజ్ చేస్తుందో అని పార్టీ పెద్దలు లెక్కలు వేసుకోవాల్సి వస్తుందిప్పుడు.

# వైసీపీలో అంతర్మధనం.

**నెల్లూరు :** వైసీపీది సేమ్ టిడిపి పరిస్థితి. గత ఎన్నికల్లో అధికార పార్టీగా ఉన్న టిడిపి కోరుకున్నట్టు ఒక్క పని కూడా జరగలేదు. ఎలక్షన్ క్యాంపెయిన్ మొత్తం వైసిపి చెప్పినట్టే జరిగింది.అధికారుల మార్పు ఆ పార్టీ సిఫారసుల మేరకే జరిగింది.పోలింగ్ కూడా వారికి లబ్ధి చేకూరేలా నిర్వహించారు. చంద్రబాబుపై కేంద్ర పెద్దల ఆగ్రహాన్ని నాడు జగన్ సద్వినియోగం చేసుకున్నారు. అయితే ఇప్పుడు అదే పరిస్థితి జగన్ కు ఎదురయింది. చివరకు ఈసీ నిర్ణయాలపై కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఒక్కటంటే ఒక్కటి కూడా అనుకూలంగా లేదు.చివరకు పోలింగ్ నాడు సహకరిస్తారనుకున్న యంత్రాంగం ఎదురు తిరిగింది.ఎంత దాకా పరిస్థితి వచ్చిందంటే.. నిన్నటి వరకు పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చిన సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారిపై.. అదే పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసినంత దాకా. దీంతో వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అవుతోంది. రేపు అన్నది ఒకటి ఉంది అని గుర్తించుకోండి.. అని అధికారులకు హెచ్చరించే దాకా పరిస్థితి వచ్చింది.గత ఎన్నికల సమయంలో ఒక్క అధికారి కూడా టిడిపి మాట వినలేదు.ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టారో అంతలా పెట్టారు.ఇప్పుడు అదే అధికారులు వైసీపీకి కూడా ఎదురు తిరిగారు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. నెల్లూరు జిల్లా కలెక్టర్ తమకు సహకరించలేదని.. కూటమికి అనుకూలంగా పనిచేసారని సాక్షాత్ ఆ జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషన్ మొత్తం టిడిపి కూటమికి బాగా సహకరించిందని నరసాపురం వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ తెగ బాధ పడిపోయారు. మంత్రి అంబటి రాంబాబు అయితే తన నియోజకవర్గంలో రెండు చోట్ల రీపోలింగ్ నిర్వహించాలని ఏకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పేర్ని నాని అయితే తెగ బాధ పడిపోయారు. తమ ఫిర్యాదులను పట్టించుకోని ఎలక్షన్ కమిషన్.. టిడిపి కూటమి నేతలు ఇలా అడిగారో లేదో యాక్షన్ లోకి దిగుతున్నారని వాపోయారు.ఏపీలో రెండు ఘటనలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయి.ఒకటి ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్,రెండు సజ్జల రామకృష్ణారెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు. ఈ రెండు పరిణామాలతో వైసిపికి తత్వం బోధపడింది. పూర్తిస్థాయి క్లారిటీ వచ్చింది. అధికారుల్లో మార్పు, న్యాయస్థానాల తీర్పులు చూసి మైండ్ బ్లాక్ అవుతోంది. ఎక్కడో తేడా కొడుతోంది అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేవలం నాయకత్వం మేకపోతు గాంభీర్యం చూపిస్తోందని.. సగటు వైసిపి అభిమాని ఒక నిర్ణయానికి వచ్చారు. అయితే సజ్జలపై కేసు నేపథ్యంలో.. రేపు అంటూ ఒకటి ఉంటుందని పేర్ని నాని అధికారులను హెచ్చరించారు. అయితే ఆయనకు తెలియంది కాదు.. రేపు అనేది ఒక క్లారిటీ రావడం వల్లే అధికారుల్లో మార్పు వచ్చిందన్న విషయం ఆయన తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

మొత్తానికైతే వరుసగా జరుగుతున్న పరిణామాలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కనీసం ఈరోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల చెల్లుబాటు విషయంలో న్యాయస్థానం ఎటువంటి తీర్పు ఇస్తుందో చూడాలి.

### కౌంటింగ్ తరువాత ఎటువంటి

## అల్లర్లకు, గొడవలకు పాల్పడవద్దు

**జగ్గయ్యపేట** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా పెనుగంచిప్రోలు మండలంలో ఎటువంటి, గొడవలు అల్లర్లు చెలరేగకుండా పోలీస్ బలగాలతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసామని రూరల్ డీపీసీ శ్రీనివాస రావు వెల్లడించారు.సోమవారం ఉదయం మాక్ డ్రిల్ నిర్వహించారు.మాక్ డ్రిల్ అనంతరం డిసిపి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లా లో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని నలుగురు కి మించి ఎవరు గుమిగూడి ఉండరాదు అని ,కౌంటింగ్ రిజల్ట్స్ వచ్చాక ఎవరు విజయోత్సవ ర్యాలీలు చేయడం,బాణసంచా కాల్చడం,సభలు సమావేశాలు ఏర్పాటు చేయవద్దని తెలిపారు.

పోలీస్ వారి సూచనలు పాటించకుండా ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు చేసి, రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో నందిగామ ంఅఖ డాక్టర్.రవి కిరణ్ , జగ్గయ్యపేట సిఐ పరమేశ్వర్ , జగ్గయ్యపేట సర్కిల్ సబ్ ఇన్స్పుక్టర్ లు రాంబాబు, అభిమన్యు, పద్మారావు, సివిల్ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ మండుతున్న ఎండలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఉష్ణోగ్రతలు చేదాటాయి. భానుడి భగభగలతో ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 47 శాతం దాటి నమోదవుతున్నాయి. సింగరేణి ప్రాంతంలో ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. మంచిర్యాల జిల్లా భీమారం,పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ లలో 47.1 డిగ్రీలుగా నమోదైంది. ఈ జిల్లాలలో ఇతర ప్రాంతాల్లో కూడా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ చెబుతోంది.ఎండలు తీవ్రత మరి ఎక్కువగా ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోనైతే ఓ వ్యక్తి ఇంటి ఆవరణంలో పార్కింగ్ లో ఉన్న 20 ద్వి చక్రవాహనాలు దాదాపు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఎండవేడికి తట్టుకోలేక ఈ ద్విచక్ర వాహనాలను కాలి బూడిద అయిపోయాయి. అంతేకాక వాహనాలతో పాటు ఓ ఇల్లు కూడా ఈ ప్రమాదంలో కాలిపోయింది. సుమారు 10 లక్షల వరకు నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా రాష్ట్రంలో పలువురు చనిపోవడం ఆందోళన కలిగిస్తుంది. కరీంనగర్ జిల్లా వీణవంకలో కళ్యాణం రామక్క అనే వృద్ధురాలు వడదెబ్బతో మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు.

అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిమెంట్ లారీ నడిపే లారీ డ్రైవర్ జాకీర్ హుస్సేన్ శుక్రవారం వడదెబ్బ కారణంగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ఎండ వేడిని తాళలేక కళ్ళు చెమ్మగిల్లి పడిపోయారు.

ఆయన పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేసినప్పటికీ హుస్సేన్ ను కాపాడలేకపోయారు. గత సంవత్సరం కన్నా..ఈసారి ఎండలు తీవ్రత, ఉష్ణోగ్రతల పెరుగుదలలో గణనీయమైన మార్పులు వచ్చినట్లు వాతావరణ శాఖ చెబుతుంది. అందువల్ల అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హెచ్చరిస్తుంది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నడుచుకోవాలని సూచిస్తుంది.

# ఇక రే'వంతు'

### గతంలో గాంధీ భవన్ లోనూ మార్పులు చేసిన రేవంత్ రెడ్డి

ఆ సమయంలో గాంధీభవన్లో చేసిన వాస్తు మార్పులు కలిసి రావడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ క్రమంలోనే సచివాలయంలోనూ కొన్ని మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇది ఆయనకు ఏమాత్రం కలిసొస్తుంది అన్నది తెలియాల్సి ఉంది.

## ప్రపంచ రికార్డు సృష్టించిన భారత ఓటర్లు

ఓటర్లు ఉన్నారు.జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారి సంఖ్య (64.2 కోట్లు) 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే ఈ సంఖ్య 2.5 రెట్లు ఎక్కువగా ఉంది. ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు సీఈసీ తెలిపింది. ఈ ఎన్నికల్లో 1.5 కోట్ల మంది పోలింగ్, భద్రతా సిబ్బంది విధులు నిర్వహించారు. 68,763 బృందాలు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాయి. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలు ఉపయోగించామని.. 135 ప్రత్యేక రైళ్లు అందుబాటులోకి తెచ్చినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల సిబ్బంది అద్భుత పని తీరుతో ఈసారి రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఎక్కువగా లేదని తెలిపింది. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని పేర్కొంది. 2019 ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా ఈసారి 39 చోట్ల మాత్రమే రీపోలింగ్ నిర్వహించాం. ఇందులో 2 రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత 4 దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధికంగా ఓటింగ్ శాతం నమోదైంది. అక్కడ 58.58 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ అధికారులు వెల్లడించారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంలో ముమ్మర తనిఖీల ద్వారా ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నట్లు సీఈసీ తెలిపింది. 2019లో రూ.3,500 కోట్లు స్వాధీనం చేసుకోగా ఈసారి రూ.10 వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు అడ్డుకున్నట్లు పేర్కొంది. ఈ ఎన్నికల్లో సీ - విజిల్ యాప్‌లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయని వీటిల్లో 99.9 శాతం ఫిర్యాదులు పరిష్కరించినట్లు తెలిపింది. డీప్ ఫేక్ వీడియోలు నిలువరించామని 87.5 శాతం ఫిర్యాదులకు 100 నిమిషాల లోపే పరిష్కారం చూపించినట్లు వెల్లడించింది.

### ఈ కష్టం, శ్రమ మరొక్క 24 గంటలు కొనసాగించండి

పూర్తయ్యే వరకు ఏజెంట్లు ఎవరూ బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నెంబర్ ప్రకారం సీల్ ను ప్రతి ఏజెంట్ సరి చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ 17-సీ ఫాం దగ్గర ఉంచుకుని పోలైన ఓట్లను కౌంటింగ్ లో వచ్చిన ఓట్లను సరి చేసుకోవాలి. అన్ని రౌండ్లు పూర్తయ్యాక పోలైన ఓట్లకు, కౌంటింగ్ లో వచ్చిన ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్ లు లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కు వెళ్లిన ఏజంట్లకు ఏమాత్రం అనుమానం ఉన్నా ఆర్వోకు అభ్యంతరం తెలపవచ్చు. ఆర్వోలకు ఇచ్చిన ఫిర్యాదులపై ఆక్నాలెడ్జ్ మెంట్ (రసీదు) తప్పకుండా తీసుకోవాలి. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. డిక్లరేషన్ ఫామ్ తప్పుకుండా తీసుకోవాలి. అనారోగ్య కారణాలతో ఏజంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్ కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉంది. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీ పడొద్దు. ప్రతి ఓటూ కీలకమే అనేది ఏజెంట్లు గుర్తుంచుకుని లెక్కింపు ప్రక్రియలో పాల్గొనాలి" అని చంద్రబాబు నాయుడు సూచించారు.

## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

నియోజకవర్గాలకు 2449 ఈవీఎం టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,446 ఈవీఎం టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశాం. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం లెక్కింపునకు 2 రౌండ్లు పడుతుందిఫలితాలు వచ్చేందుకు సుమారు 9 గంటల సమయం పడుతుంది. రాజమహేంద్రవరం, నరసాపురం లోక్‌సభలో 13 రౌండ్లు ఉన్నాయి ఇక్కడ ఫలితాలు వచ్చేందుకు సుమారు 5 గంటలు పడుతుంది. భీమిలి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్లు ఉన్నాయి. కొవ్వూరు, నరసాపురంలో 5 గంటల్లో ఫలితాలు వస్తాయి. కౌంటింగ్ ప్రక్రియను మీడియా చిత్రీకరణ చేసుకోవచ్చు. కౌంటింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదు. మీడియాకు మాత్రం నిర్దేశించిన వరకు ఫోన్లు తీసు కళ్లవచ్చు" అని ఎంకే మీనా తెలిపారు.

## నైరుతి ఎంట్రీ

తాకాయి. 2 రోజుల క్రితం రాయలసీమను రుతుపవనాలు తాకగా సోమవారం నుంచి ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కాగా మంగళవారం నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకాయి. తెలంగాణలోని నాగర్ కర్నూల్, గద్వాల, నల్గొండ జిల్లాల్లోకి మంగళవారం మధ్యాహ్నం రుతుపవనాలు ప్రవేశించాయి. దీంతో 4 జిల్లాల్లో దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో మరికొద్ది గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అంతేకాకుండా ఇక మంగళవారం (జూన్ 4) నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలతో పాటు రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురిశాయి. సోమవారం మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి జల్లులు కురవడంతో కాస్త ఉపశమనం పొందారు.

### పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వదు

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు తర్వాతే ఈవీఎంల లెక్కింపు అవుతుందని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్న వారిని మాత్రమే ఏజెంట్లుగా పంపించాలని సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకువెళ్లేలా చూడాలన్నారు. కౌంటింగ్ సమయంలో ప్రతి రౌండ్‌లోనూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అభ్యర్థులందరికీ వీటన్నింటిపై అవగాహన ఉండాలన్నారు.

## మనకు పడిన ఓటు ఒక్కటి కూడా వదలొద్దు

వైసీపీ అధినేత జగన్ ఫోకస్ చేశారు. గత రెండు వారాలు రాష్ట్రంలో జరిగిన పరిణామాలపై అధికారులను ఆరా తీశారు. మరోవైపు వైసీపీ నేతలతో సమీక్షలో భాగంగా కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మండుటెండలు సైతం లెక్కచేయకుండా సునామీలా తరలివచ్చిన వారికి జగన్ ధన్యవాదాలు తెలిపారు. మండటెండల్ని లెక్కచేయకుండా ఓట్లు వేసిన అవ్వతాతలకు, అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములు, రైతన్నలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎన్నికల అనంతరం జగన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు సాగిన సుపరిపాలన, మరింత మెరుగ్గా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. పార్టీ గెలుపుకోసం శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో 1100 కోట్ల నేరం

న్యాయస్థానం. జూన్ 7న సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై ఈడీ మే 10న ఛార్జిషీట్ దాఖలు చేయగా తాజా ఛార్జిషీట్‌ను స్పెషల్ కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ ఛార్జిషీట్‌లో కీలక అంశాలను అధికారులు కోర్టు ముందు ఉంచారు. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మొత్తంగా రూ.1100 కోట్ల నేరం జరిగిందని ఈడీ పేర్కొంది. అందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల ముడుపులు ఇచ్చినట్లు చెప్పింది. అంతేకాకుండా 292 కోట్ల నేరంలో కవిత పాత్ర ఉందని ఈడీ ఆరోపించింది. మరోవైపు కవిత డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేసిందని కూడా ఈడీ పేర్కొంది.అయితే మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత "జై తెలంగాణా, జై భారత్" అంటూ నినాదాలు చేశారు. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌లను కూడా అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. పాస్ పోర్టు సరెండర్ చేయాలంటూ నిందితులను న్యాయస్థానం ఆదేశించింది. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన చరణ్ ప్రీత్ కేసు విచారణను జులై 3కి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది.

## నిఘా నీడలో ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నేడు 144 సెక్షన్ విధించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. ప్రయాణాలు పెట్టుకోవద్దని కూడా సలహా ఇస్తున్నారు. పార్టీలను కూడా రాష్ట్ర ఎన్నిక ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా హెచ్చరిస్తున్నారు. ఎవరైనా అనవసరమైన రచ్చ చేస్తే బాగోదని చెబుతున్నారు. పార్టీలు, పార్టీల నాయకులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలు కాపాడటం ఒక్క టాస్క్ అయితే కౌంటింగ్ జరిగే కేంద్రాల్లో పరిస్థితి చేయిదాటిపోకుండా చూడటం కూడా పోలీసులకు, అధికారులకు బిగ్ టాస్క్, ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌పై వివాదం నెలకొంది. దీన్ని ఆసరాగా చేసుకొని కచ్చితంగా నిలదీస్తామంటూ అధికారి పార్టీ ప్రకటించేసింది. చిన్న మిస్టేక్ జరిగినా వదిలేయొద్దని తమ పార్టీ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చింది.ఈసారి కౌంటింగ్ కేంద్రంలో భారీగా ఏజెంట్లు ఉండబోతున్నారు. గుర్తింపు పొందిన పార్టీల ఏజెంట్లతోపాటు స్వతంత్ర అభ్యర్థుల ఏజెంట్లు కూడా కౌంటింగ్ కేంద్రంలో ఉంటారు. ఒక్కో అభ్యర్థి తరపున ప్రతి టేబుల్‌కు ఒక ఏజెంటు ఉంటారు. ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న జిల్లాల్లో భారీగా ఏజెంట్లు గుర్తింపు పొందిన పార్టీ నుంచి హాజరవుతారు. అదే టైంలో స్వతంత్ర అభ్యర్థి తరపున కూడా ఏజెంట్లు లెక్కింపు ప్రక్రియలో పాల్గొంటారు.ఇలా అన్ని ప్రాంతాల్లో ఏజెంట్ల సంఖ్య భారీగా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈసారి భారీగా ఏజెంట్ పాస్‌లు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే మూడు వేలకుపైగా పాస్‌లు జారీ చేశారని తెలుస్తోంది. కౌంటింగ్ ఏజెంట్లతోపాటు అక్కడ విధులు కోసం వచ్చిన ఉద్యోగుల సంఖ్య కూడా భారీగానే ఉంటుంది. అందుకే ప్రతి కౌంటింగ్ కేంద్రం కూడా జాతరను తలపించడం ఖాయంగా కనిపిస్తోంది. ఎక్కువ మంది కౌంటింగ్ కేంద్రాల్లో ఉండటం వల్ల గొడవలకు ఆస్కారం ఉందని అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనికి తోడు కొందరు స్వతంత్రుల తరపున అధికార, ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులు ఏజెంట్లుగా వెళ్తున్నారని కూడా టాక్ నడుస్తోంది. ఇది కూడా వివాదానికి కారణమయ్యే ఛాన్స్ ఉందని అక్కడ ఏదైనా ఘర్షణపూరిత వాతావరణం జరిగితే వాళ్లంతా ఆయా పార్టీల నేతలు సపోర్ట్ చేసి గొందరగోళం సృష్టించేందుకు ఆస్కారం ఉంది. ఇలాంటివి లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.కౌటింగ్ కేంద్రం బయటే కాదు లోపల కూడా ఎలాంటి గొడవలు జరక్కుండా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్రాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించింది. చాలా కౌటింగ్ కేంద్రాల్లో రాష్ట్ర పోలీసులను ఉంచడం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటికే రాష్ట్ర పోలీసులపై అధికార ప్రతిపక్షాలు ఫిర్యాదుల చేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. సమస్యాత్మంగా ఉన్న ప్రాంతాల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించారు. కౌంటింగ్ కేంద్రం లోపలే కాకుండా బయట కూడా కొన్ని ప్రాంతాల్లో మూడు అంచెల భద్రత మరికొన్ని ప్రాంతాల్లో ఐదు అంచెల భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు రెండు కిలోమీటర్ల వరకు భద్రతాబలగాలు మోహరించారు. బయట వాహనాలను అనుమతివ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. రాకపోకలపై పూర్తిగా ఆంక్షలు విధిస్తున్నారు. హైవేలు ఉంటే తప్ప నార్మల్ రోడ్లు ఉంటే మాత్రం వాహనాలను వేరే మార్గాల్లో పంపిస్తున్నారు. అనుమతి లేని వ్యక్తులు, రౌడీ మూకలు ఆ ప్రాంతాలకు వస్తే గుర్తించేందుకు వీలుగా ఫేషియల్ రికగ్నేషన్ కెమెరాలు అన్ని కేంద్రాల్లో అమర్చారు. ప్రతి బ్లాక్‌కు ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎలాంటి వివాదం తలెత్తిన వెంటనే బలగాలు అప్రమత్తమై వారిని అక్కడి నుంచి లిఫ్ట్ చేయడానికి సిద్ధంగా ఉంటాయి. రాష్ట్రంలో అడుగడుగు క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు ఏ చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకున్న తాట తీస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఏపీలో ఎన్నికల పోలింగ్ తరహాలో దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**ఆ గ్రామాలపై నిఘా**

ప్రతి నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించిన పోలీసులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అక్కడ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. జనాలు గుంపుగుంపులుగా తిరగకుండా చర్యలు తీసుకున్నారు. ర్యాలీలు, ఊరేగింపులు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే నిషేధించిన విషయం తెలిసిందే. బాణసంచా కాల్పులపై కూడా ఆంక్షలు పెట్టారు. ప్రజలు, రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాగులో కొట్టుకుపోయిన కారు

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా బంటారం మండలం నాగవరం లో వాన దంచి కొట్టింది. దాంతో అక్కడున్న వాగులో ఒక్కసారిగా వరద నీరు చేసింది. ప్రమాదవశాత్తూ ఒక కారు వాగులో కొట్టుకుపోయింది. కారులో ఉన్న నలుగురు సురక్షితంగాబయటపడ్డారు. పోలీసులు . సంఘటన స్థలానికి చేరుకొని నలుగురితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## అదుపు తప్పిన డీసీఎం.. భారీగా ట్రాఫిక్ జాం

**మేడ్చల్** మేడ్చల్ జాతీయ రహదారిపై డీసీఎం బీభత్సం సృష్టించింది. మేడ్చల్ పట్టణంలోని సత్యసాయి బంకు వద్ద డీసీఎం బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో మిషన్ భగీరథ పైపును డీసీఎం ఢీ కొట్టింది. దీంతో మిషన్ భగీరథ పైప్ పగిలి నీరు వృధాగా పోతుంది. మేడ్చల్ జాతీయ రహదారిపై రోడ్ వెడల్పు పనులు జరుగుతున్నాడంతో డీసీఎం ప్రమాదంతో కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉదయం పూట అవడంతో ఆఫీసులకు స్కూలు వెళ్లాల్సిన వారు భారీ ట్రాఫిక్ జామ్ తో వాహనాదారులు ఇబ్బందులకు గురయ్యారు.బిస్కెట్ కంపెనీ లోడుతో జీడిపల్లి నుండి నగరానికి వెళ్తూ డీసీఎం ప్రమాదానికి గురైంది. ఎవ్వరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ క్లియర్ చేసే పనులు నిమగ్నమయ్యారు.

## మామా, బావమరుదులపై కత్తితో దాడి

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలిస్సు స్టేషనే పధిలో అబ్దుల్లా అనే వ్యక్తి రెచ్చిపోయాడు, ఎంఎం పహడి వద్ద మామ, బావమరిది పై మటన్ కట్ చేసే కత్తితో దాడి చేసాడు. విచక్షణారహితంగా కత్తి తో పొడిచిన ఈ ఘటనలో ఆ ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కత్తితో దాడి చేసిన అబ్దుల్లాను స్థానికులు చితకబాదారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మావోయిస్టుల మందు పాతర పేలి వ్యక్తి మృతి

**ములుగు** కట్టెల కోసం అడవికి వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు ఇల్లందుల రమేష్ ఇల్లందుల ఫకీర్ అనే ముగ్గురు వ్యక్తులు వెళ్లారు ఈ నేపథ్యంలో గుట్టపై మూల గండికి వద్దకు వెళ్లగానే మావోయిస్టులు అమర్చిన మందు పాత్ర పేలి ఇల్లందుల ఏసు మృతి చెందినట్లు సమాచారం మరో ఇరువురికి గాయాలు అయినట్లు తెలుస్తుంది..పూర్తి వివరాలు తెలియాలి.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ట్రాఫిక్ ఆంక్షలు

### - అమలాపురం నుండి కాకినాడ వెళ్ళే వాహనాలకు దారి మళ్లింపు

**కోనసీమ** ఎన్నికల కౌంటింగ్ సెంటర్ శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ నేషనల్ హైవే( 216) ఆనుకుని ఉండడంతో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కాకినాడ నుండి అమలాపురం వైపు వెళ్ళు మోటార్ సైకిళ్ళు, ఆటోలు మరియు కార్లు కొండాలమ్మ చింత బైపాస్ వయా ముక్తేశ్వరం మీదుగా అమలాపురం దారి మళ్లించారు. అమలాపురం నుండి కాకినాడ వెళ్లే వాహనాలు అనాతవరం, మాగం, కాపచింతలపూడి మీదుగా బైపాస్ కొండాలమ్మ చింత మీదుగా అనాతవరం, చెయ్యేరు వాహనదారులు మహిపాల చెరువు, పోతుకుర్రు, కాప కొండాలమ్మ చింత బైపాస్ మీదుగా కాకినాడ మళ్లించారు. కాకినాడ నుండి అమలాపురం.. అమలాపురం నుండి కాకినాడ వెళ్ళే భారీ వాహనములు రేపు ఉదయం నుండి సాయంత్రం కౌంటింగ్ అయ్యేవరకు నిలిపివేస్తారు. కాకినాడ నుండి వచ్చే భారీ వాహనాలు అన్నంపల్లి టోల్ గేట్ వద్ద, అమలాపురం నుండి కాకినాడ వెళ్లే భారీ వాహనములు భట్నవిల్లి జ జంక్షన్ వద్ద ఉదయం 04.30గంటల నుండి కౌంటింగ్ అయ్యేవరకు నిలిపివేస్తారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. అస్సాత్మక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో పోలీసలు పర్యవేక్షిస్తున్నారు.

## 64 కోట్ల మంది ఓట్లేశారు

**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా ఎన్నికల కౌటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు సీఈసీ రాజీవ్ కుమార్. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. ఏడు విడతలుగా పోలింగ్ విజయవంతంగా ముగిసిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో 64,2 కోట్ల మంది ఓటు వేశారని ఇదొక రికార్డ్ అని సీఈసీ తెలిపారు. 31 కోట్ల మంది మహిళలు ఓటు వేశారని చెప్పారు. దీంతో పాటూ ఓటర్లకు రాజీవ్ కుమార్ స్టాండింగ్ అవేషన్ ఇచ్చారు. మన దేశంలో ఓటేసిన వారి సంఖ్య జీ7 దేశాల జనాభాకంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉందని రాజీవ్ కుమార్ కామెంట్ చేశారు.

## రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలి

### - రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి



**బద్వేలు** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, ఆయన పరిపాలనలో రాష్ట్రం సర్వతముఖాభివృద్ధి చెందాలని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ప్రార్ధనలు చేశారు. సోమవారంపాత రాయచోటి శ్రీ హజరత్ జమాలుల్లా బాషా సాహెబ్ దర్గాలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.రానున్న రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాయచోటి, రాష్ట్ర ప్రజానీకం సర్వతోముఖాభివృద్ధి చెందాలని మండిపల్లి ఆకాంక్షించారు.,పాత రాయచోటిలో వెలసియున్న శ్రీ హజరత్ జమాలుల్లా బాషా సాహెబ్ దర్గాలో రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చదివింపులు నిర్వహించి దువా చేశారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాయచోటిలో, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసి, స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని హజరత్ జమాలుల్లా బాషా సాహెబ్ స్వామిని కోరుకున్నానని, అలాగే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆ భగవంతుని కృపతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించానని తెలిపారు. అలాగే తనకోసం వెంట నడిచిన ప్రతి కార్యకర్తకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు మాసాపేట, గిరి, మైనార్టీ సోదరులు ఖాదర్ బాషా, ఎజాస్, ములంటి జాఫర్, ఇర్షాద్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండండి

### - ఏజెంట్లకు బద్వేలు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి సూచన

### - రాష్ట్రంలో కూటమి గెలవబోతోంది



**బద్వేలు** ఓట్ల కౌంటింగ్ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండండి రాష్ట్రంలో కూటమి గెలవ పోతున్నట్లు బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి సూచించారు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు బద్వేలు పట్టణ పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యుడు భూపాల్ రెడ్డి పార్టీ నాయకులు సుబ్బారెడ్డి బిగ్ బాస్ న్యాయవాది ఏం నరసింహులు బార్ సంగం మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది ప్రసాద్ ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా రితేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పూర్తిస్థాయి ఫలితాలు వచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు డిక్లరేషన్ ఫామ్ తీసుకున్న తర్వాతే కౌంటింగ్ గది నుంచి బయటికి రండి అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ కోరండి వైకాపా వారు అక్రమాలకు దాడులకు పాల్పడవచ్చు ఎగ్జిట్ పోల్స్ అన్ని ఎన్ డి ఏ వైపే ఉన్నాయి గెలుపు మనదేనిని ఆయన ధీమా వ్యక్తం చేశారు కౌంటింగ్ పక్రియ ముగిసే వరకు ఎంతో అప్రమత్తంగా ఉండాలని కోరారు బద్వేలు నియోజవర్గం ఓట్ల లెక్కింపు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు 272 పోలింగ్ కేంద్రాల్లోని ఓట్లను 20 రౌండ్లలో లెక్కిస్తారు ఒక గదిలో అసెంబ్లీ మరో గదిలో పార్లమెంటు ఓట్లను లెక్కిస్తారని ఆయన తెలిపారు అసెంబ్లీ ఓట్లను లెక్కించేందుకు 14 టేబుల్లు ఏర్పాటు చేశారు పోలింగ్ రోజు 84,491 మంది పురుషులు 88,167 మంది మహిళలు ఓట్లు వేశారు ఇతరులు ఇద్దరు ఓట్లు వేశారు అలాగే 3000 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన కోరారు బద్వేలు అసెంబ్లీకి ఎంతో కీలకమైన ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య గెలవబోతున్నారని రితేష్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు కౌంటింగ్ సమయంలో అనుసరించవలసిన విధానాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు అభ్యర్థి ఏజెంట్లు సమయానికి కేంద్రం వద్దకు చేరుకోవాలని చెప్పారు స్ట్రాంగ్ రూముల నుంచి ఈవీఎంలు తీసుకువచ్చే సమయంలో ప్రధాన శీలన్ని సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలని ఏజెంట్లకు ఆయన మరీ మరీ చెప్పారు కేంద్రంలో రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వస్తున్నట్లు అన్ని సర్వే సంస్థలు చెప్పిన విషయాన్ని రితేష్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు

## బుధవారం ఉదయం వరకు నగరంలో 144 సెక్షన్

**హైదరాబాద్** హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశా జారీ చేసారు.మంగళవారం జరిగే లోక్సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా పూర్తి భద్రతను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు సా.6 గంటల నుంచి ఎల్లుండి ఉ.6 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయాలని, మద్యం దుకాణాలు బంద్ చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా నాయకులు సహకరించాలని కోరారు.

## మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు

**న్యూఢిల్లీ** మరికొద్ది గంటల్లో వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ ఇదే. 1.5కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మొత్తం అక్కడ 58.58శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2019లో ఈ సంఖ్య రూ.3,500కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ-విజిల్ యాప్లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం.

## కల్కితో పోటీ పడేలా

# ఇంద్రాణి

### అదే తరహాలో పాత్రలు, సన్నివేశాలు




తెలుగు ప్రజలు ఇప్పుడు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ఏదైనా ఉందంటే అది ప్రభాస్ నటించిన కల్కి మాత్రమే. మరి కొద్ది రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్ననేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు రెట్టింపు కూడా చేశారు. ఈక్రమంలో గ్లిమ్స్, టీజర్‌లు రిలీజ్ చేసి సినిమాపై అంచనాలను పెంచేశారు. తాజాగా చిత్రంలో ఓ ముఖ్య భూమి పోసిస్తున్న బుజ్జి అనే కారుకు సంబంధించి వీడియోను విడుదల చేసి ఆసక్తిని మరింత పెంచేశారు. అయితే కల్కి సినిమాకు పోటీగా అచ్చం అలాంటి కథాకథనాలతో, క్యారెక్టర్స్‌తో ఓ చిత్రం సిద్ధమైంది. అది కూడా తెలుగులోనే వస్తుండడం గమనార్హం.అయితే ఇది మన దేశంలోనే ఫస్ట్ టైం సూపర్ ఉమెన్ నేపథ్యంలో రూపొందిన చిత్రం అవడం విశేషం. ఆ సినిమా పేరు 'ఇంద్రాణి . యానీయా ప్రధాన పాత్రలో నటిస్తోండగా జిల్, సుప్రీమ్ సినిమాల్లో విలన్‌గా నటించిన కబీర్ సింగ్ ఈ చిత్రంలో సూపర్ విలన్‌గా నటిస్తోన్నారు. స్టీఫెన్ పల్లం దర్శకత్వం వహించారు.తాజాగా విడుదల చేసిన ఈ చిత్రం ట్రైలర్‌ను చూస్తే కల్కి సినిమాతో చాలా సారూప్యతలు ఉన్నట్లు తెలుస్తోంది. కల్కిలో బుజ్జి అనే రోబో ఉన్నట్లే ఈ సినిమాలో చిట్టి అనే అదే టైపు, అదే తరహా రోబో కూడా ఉండడంతో పాటు 2021 ఏడీ అంటూ సినిమా జరిగే సమయాన్ని కూడా చూయించారు. ఇలా సినిమా అసాంతం చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను ఫ్యూచరిస్టిక్ వరల్డ్ నేపథ్యంలో ఆద్యంతం విజువల్ ఎఫెక్ట్స్ తో తెరకెక్కించారు.

ఈ సినిమా ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ భవిష్యత్‌లో భారతదేశం టెక్నాలజీ ఏ విధంగా ఉండబోతుందో ఈ సినిమాలో చూపించబోతున్నామని, ఓ రోబో కూడా ఉంటుందని, వీఎఫ్ఎక్స్ వర్క్ మంచిగా వచ్చిందని అందరినీ అకట్టుకుంటుందన్నారు. ఇదిలాఉండగా ఈ సినిమాను కల్కి సినిమాకు రెండు వారాలు ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. కల్కి జూన్ 27న విడుదల కానుండగా ఈ 'ఇంద్రాణి అంతుకుఉందే చిత్రం జూన్ 14న రిలీజ్ కానుంది.

## ప్రమోషన్స్ పెంచిన

# కల్కి టీమ్



### క్లీంకారకు బుజ్జి బొమ్మ గిఫ్ట్

కల్కి' టీమ్ ప్రమోషన్స్ జోరు పెంచింది. అందులో భాగంగానే సినీ సెలబ్రిటీల పిల్లలకు గిఫ్ట్‌లు పంపుతోంది. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' ఈ చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల బుజ్జి వెహికల్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించిన టీమ్.. దీంతోనే ప్రమోషన్స్‌ను షురూ చేసింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు 'కల్కి' టీమ్ గిఫ్ట్‌లు అందుతున్నాయి. తాజాగా రామ్ చరణ్ కుమార్తె క్లీంకారకు మూవీ యూనిట్ ఓ బహుమతి అందించింది. అందులో బుజ్జి - భైరవ స్టికర్స్, బుజ్జి బొమ్మ, టీషర్ట్స్ ఉన్నాయి. క్లీంకార వాటితో ఆడుకుంటున్న ఫొటోలను ఉపాసన ఇన్‌స్టాలో షేర్ చేశారు. కల్కి టీమ్‌కు థ్యాంక్స్, 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. అలాగే మరికొంతమంది సెలబ్రిటీల పిల్లలకు కూడా వీటిని పంపనున్నట్లు తెలుస్తోంది. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

### హీరామండి..సెకండ్ సీజన్ ప్రకటన




సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'హీరామండి: ది డైమండ్ బజార్' ఇటీవల విడుదలై సంచలనం సృష్టించింది. భారీ తారాగణంతో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ వెబ్ సిరీస్ బాలీవుడ్ ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. తన సినిమాల్లాగే దీన్ని కూడా సంజయ్ చాలా గ్రాండ్‌గా తెరకెక్కించారు. ఇప్పుడీ సిరీస్‌కు సీజన్ 2ను ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. మొదటి పార్ట్‌కు కొనసాగింపుగా ఏం చూపనున్నారో వివరించారు. సీజన్2 గురించి సంజయ్‌లీలా భన్సాలీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సిరీస్ కోసం నేను 2022లో 'గంగూబాయి కాఠియావాడి' పూర్తయినప్పటి నుంచి కష్టపడ్డాను. నా తొలి సిరీస్ కావడంతో మరింత కష్టంగా అనిపించింది. బాధ్యతగా భావించి దీని పనులు మొదలుపెట్టినప్పటినుంచి బ్రేక్ లేకుండా పని చేశాను. 'హీరామండి-2'లో వేశ్యలందరూ లాహోర్ వదిలి సినీ పరిశ్రమకు వస్తారు. దేశ విభజన సమయంలో వారందరూ ముంబయి, కోల్‌కతా వెళ్లి స్థిరపడతారు. అక్కడినుంచి ఇండస్ట్రీలోకి ఎలా వచ్చారన్నది చూపనున్నా. సీజన్2లోనూ వాళ్లందరూ డ్యాన్స్ చేస్తారు. అయితే మొదటి పార్ట్‌లో నవాబుల కోసం డ్యాన్స్ చేసినవారు.. రెండో సీజన్‌లో చిత్ర నిర్మాతల కోసం చేస్తారు. ఈ కథతో ముందుకువెళ్లనున్నా. ఎప్పుడవుతుందో చూడాలి' అని తెలిపారు. ఇక సీజన్ 2 ప్రకటించడంలోనూ సంజయ్ తన మార్క్ చూపారు. 100 మంది అమ్మాయిలు అనార్కలీ డ్రెస్‌లో డ్యాన్స్ వేస్తూ.. సీజన్2 ఉన్నట్లు ఆ మూమెంట్స్‌తో తెలిపారు. ఈ వీడియోను నెట్‌ఫ్లిక్స్ షేర్ చేయగా అది అందరినీ ఆకట్టుకుంటోంది. మొదటి భాగానికి మంచి ప్రేక్షకాదరణ వచ్చిందని అందుకే రెండో దాన్ని తెరకెక్కించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. తొలిభాగంలో మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితిరావు హైదరీ, రిచా చద్దా, సంజీదా షేక్, షర్మిన్ సెగల్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. రూ.200కోట్లతో రూపొందిన ఫస్ట్‌పార్ట్‌లోని కొన్ని సన్నివేశాలు ఇన్‌స్టాలో ట్రెండ్ సృష్టించాయి.

## ఎన్టీఆర్ దేవరతో పోటీపడనున్న

# రజనీ వేట్టయాన్

### - దసరా సందర్భంగా అక్టోబర్ పదిన విడుదలకు సిద్ధం




అగ్ర కథానాయకుడు రజనీకాంత్తన రాబోయే సినిమాల అప్‌డేట్స్ షేర్ చేశారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా హిమాలయాలకు వెళ్లిన ఆయన అక్కడ సాధువులతో సమయం గడుపుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. తాజాగా మీడియాతో మాట్లాడుతూ అప్‌కమింగ్ సినిమాలు 'కూలీ', 'వేట్టయాన్'లకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. వేట్టయాన్' దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. నా పాత్ర షూటింగ్ పూర్తయింది. ఇతర నటీనటులకు సంబంధించిన కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. అలాగే లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చేస్తున్నా. దాని షూటింగ్ జూన్ 10 నుంచి ప్రారంభించనున్నారు' అని తెలిపారు. తన ఆధ్యాత్మిక యాత్ర గురించి మాట్లాడుతూ.. 'ప్రతి ఏడాది ఇలా యాత్ర చేయడం వల్ల కొత్త అనుభూతి పొందుతాను. అందరికీ ఇలాంటి ప్రయాణం అవసరం. దీనివల్ల ప్రశాంతత లభిస్తుంది. దైవంపై నమ్మకం పెరుగుతుంది' అన్నారు. రజనీకాంత్ ఈ అప్‌డేట్ ఇచ్చిన దగ్గర నుంచి సోషల్ మీడియాలో 'దేవర' వర్సెస్ 'వేట్టయాన్' చర్చ మొదలైంది. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'దేవర'. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రం తమిళంలోనూ రిలీజ్ కానుంది. దీంతో ఆ తేదీన బాక్సాఫీస్ వద్ద పోరు ఖాయమంటున్నారు సినీ ప్రియులు. 'వేట్టయాన్' విషయానికొస్తే.. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఇందులో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి.

# భారతీయుడు-2 విడుదలకు సిద్ధం

భారతీయుడు 2'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కమల్‌హాసన్. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 28ఏళ్ల క్రితం వీళ్లిద్దరి కలయికలో వచ్చిన విజయవంతమైన సినిమా 'భారతీయుడు'కు కొనసాగింపుగా రూపొందింది. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. కాజల్ కథానాయిక. రకుల్‌ప్రీత్ సింగ్, సిద్దార్థ్, బ్రహ్మానందం తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా జులై 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చెన్నైలో ఇటీవల పాటల విడుదల వేడుక నిర్వహించారు. శింబు, లోకేశ్ కనగరాజ్, నెల్సన్, ఏఎం రత్నం తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల క్రితం నేను శివాజీ గణెశిశన్‌తో ఓ సినిమా చేద్దామనుకుంటున్న సమయంలోనే శంకర్ 'భారతీయుడు' కథతో నా దగ్గరకు వచ్చారు. ఆ కథలు రెండూ కొంచెం దగ్గరగా ఉండటంతో శివాజీ గణెశిశన్‌కు చెప్పా. ఆయన 'శంకర్‌తోనే సినిమా చేయండి.. మనం ఇప్పటికే ఎన్నో చిత్రాలు కలిసి చేశామ'ని నాతో అన్నారు. ఆ ఒక్క మాట, నమ్మకంతో 'భారతీయుడు' చేశా. అప్పట్లోనే నేను సీక్వెల్ చేద్దామని అడిగా. కానీ, శంకర్ కథ రెడీగా లేదన్నారు. మళ్లీ 28ఏళ్లకు 'భారతీయుడు 2' చేశాం. నిర్మాత సుభాస్కరన్ వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. ఆయన మాపై పెట్టిన నమ్మకమే ఈ సినిమా. అనిరుధ్ దీనికి అద్భుతమైన సంగీతమందించారు' అన్నారు. 'భారతీయుడు తాత మంచి వాళ్లకు మంచివాడు.. చెడ్డవాళ్లకు చెడ్డవాడు. కమల్‌హాసన్ 360డిగ్రీల కంటే ఒక డిగ్రీ ఎక్కువ నటించే సత్తా ఉన్న నటుడు. 70 రోజుల పాటు మేకప్‌తో నటించారు. ఆయన లాంటి నటుడు ప్రపంచంలోనే లేరు. తనతో 'భారతీయుడు 2', 'భారతీయుడు 3' చేయడం ఆనందంగా ఉంది. ఈ రెండూ 'భారతీయుడు' కంటే పెద్ద హిట్ అవుతాయి' అన్నారు దర్శకుడు శంకర్. ఈ కార్యక్రమంలో అనిరుధ్, బాబీ సింహా, గుల్షన్ గ్రోవర్, జ్ఞానాంబిక, బ్రహ్మానందం, రకుల్, కాజల్ తదితరులు పాల్గొన్నారు.




## అఖండ-2 విలన్‌గా

# సంజయ్‌దత్ ?




'అఖండ 2' స్క్రిప్ట్ పనుల్లో బోయపాటి బిజీబిజీగా ఉన్నారు. ఈ సినిమా కథ పూర్తి శైవత్వం నేపథ్యంలో సాగుతుందని విశ్వసనీయ వర్గాల భోగట్ట. ఇందులో విలన్ పాత్ర అత్యంత శక్తిమంతంగా రాసుకున్నారట బోయపాటి. ఆ పాత్రకోసం బాబీడియోల్, సంజయ్‌దత్‌లను కూడా కలిశారట. అయితే.. సంజయ్‌దత్ దాదాపు ఖరారైనట్టు సమాచారం. దక్షిణభారత దేశంలో శైవం ఎంత బలీయంగా ఉంటుందో, ఇక్కడి ఆలయాల ప్రాచుర్యం, వాటి ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో ఈ కథలో వివరించనున్నారట బోయపాటి. బాలయ్య, సంజయ్‌దత్‌ల పాత్రల్ని నువ్వానేనా అనేలా డిజైన్ చేస్తున్నారట. ప్రస్తుతం కె.ఎస్.రవీంద్ర దర్శకత్వంలో బాలయ్య నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అయ్యాక. బోయపాటి సినిమా ఉంటుందని తెలుస్తున్నది.



# మోదం.. ఖేదం

## - కేంద్రంలో మోదీ తీన్మార్‌పై ఇదీ జనం మాట

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో 18వ లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. మరి కొన్ని గంటల్లో ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. అధికారంలోకి వచ్చే పార్టీ ఏదో తేలిపోతుంది. అయితే అంతకు ముందు జూన్1న సాయంత్రం పలు ఏజెన్సీలు ఎగ్జిట్ పోల్ ఫలితాలు విడుదల చేశాయి. దాదాపు అన్ని సర్వే సంస్థలు కేంద్రంలో మరోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపాయి. అంటే మోదీ ప్రధానిగా తీన్మార్ కొట్టబోతున్నారన్నమాట. ఇక ఇండియా కూటమికి 2019లో పోలిస్తే సీట్లు పెరుగుతాయని సర్వే సంస్థలు తెలిపాయి. కానీ, అధికారం దక్కదని తేలిపోయింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**- భారత్‌వైపు ప్రపంచ దేశాల చూపు..**

మోదీ మళ్లీ అధికారంలోకి వస్తారని దాదాపు అన్ని సర్వే సంస్థలు తేల్చడంతో భారత ఎన్నికలను గమనిస్తున్న ప్రపంచ దేశాలు ఇది తమకు శుభ సంకేతంగా భావిస్తున్నాయి. రాబోయే ఏళలలో భారత్‌కు మరిన్ని భారీ పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఎందుకంటే మోదీ దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు చాలా ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది.

**-ఆ పార్టీల్లో భయం..**

ఇక మోదీ రాక కొందరికి గిట్టడం లేదు. మోదీ ప్రధాని అయ్యాక చాలా రాష్ట్రాల్లో బీజేపీ ఏతర ప్రభుత్వాలు కూలిపోయాయి. వాటి మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ, ఎన్డీఏ యేతర పార్టీలు బీజేపీ రాకను వ్యతిరేకిస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు బీజేపీ వ్యతిరేక పార్టీల్లో గుబులు రేపుతున్నాయి. మూడోసారి మోదీ ప్రధాని అయ్యాక తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్లు, బెంగాల్‌లో మమత సర్కార్, ఒడిశాలో నవీన్‌పట్నాయక్ ప్రభుత్వాలకుముప్పు తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**- సెక్యులర్ వాదుల్లో టెన్షన్..**

ఇక సెక్యుల్ వాదులుగా చెప్పుకుంటున్నవారు కూడా ఎగ్జిట్ పోల్ ఫలితాలపై ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే బీజేపీ మతం ప్రాతిపదికన రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తున్నారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశం పూర్తిగా హిందూ దేశంగా మారుతుందని పేర్కొంటున్నారు. మత ఘర్షణలు జరుగుతాయని ఆరోపిస్తున్నారు. మైనారిటీలపై దాడులు జరుగుతాయని ఆందోళన చెందతున్నారు. ఇలా మోదీ రాకను కొందరు శుభ పరిణామంగా భావిస్తుంటే.. మరికొందరు.. అశు భంగా భావిస్తున్నారు.



**- స్టాక్‌మార్కెట్‌కు జోష్..**

ఇదిలా ఉంటే ఎగ్జిట్ పోల్ ఫలితాలు సోమవారం స్టాక్ మార్కెట్‌కు మంచి బూస్ట్ ఇచ్చాయి. మోదీ మూడోసారి ప్రధాని అవుతారని తేల్చడంతో సెన్సెస్, నిఫ్టీ సోమవారం(జూన్3న) భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెస్, నిఫ్టీ కనీ వినీ ఎరుగని రీతిలో లాభాలతో ఓపెన్ అయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 2,622 పాయింట్ల లాభంతో 76,583 వద్ద ఓపెన్ అయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 807 పాయింట్లు పెరిగి 23,338 వద్ద ఉంది. ఇక 1906 పాయింట్లు పెరిగిన బ్యాంక్ నిఫ్టీ 50,890 వద్ద ఓపెన్ అయింది.

# వాటర్ ట్యాంకులో డెడ్ బాడీ

## - 10 రోజులుగా ఆ నీటినే తాగుతున్న ప్రజలు



**నల్గొండ (ప్రశ్న న్యూస్)** నల్గొండ మున్సిపాలిటీలో దారుణం వెలుగు చూసింది. పట్టణంలోని పాతబస్తీ హిందూపూర్‌లో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్‌లో ఓ వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించింది. ఆ మృతదేహం ఉన్న పరిస్థితిని చూస్తుంటే అది ఈరోజుది కాదు పది రోజుల క్రితమే వాటర్ ట్యాంకులో పడినట్టుగా అంచనా వేస్తున్నారు. అయితే ఈ విషయాన్ని గమనించక పది రోజులుగా మున్సిపాలిటీలోని ప్రజలు అందులోని నీళ్లనే వాడుకుంటున్నారు. అయితే నీళు ఏదో తేడాగా ఉన్నాయని గమనించిన ప్రజలు వాటర్ సప్లై సిబ్బందికి ఫిర్యాదు చేయగా ట్యాంక్‌లో నీళ్లను చెక్ చేసేందుకు వెళ్లారు. ట్యాంకులో పరిశీలించగా మున్సిపాలిటీ సిబ్బందికి అందులో మృతదేహం కనిపించటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మృతదేహాన్ని బయటకు తీసి గమనించగా కుళ్లిన సిత్థిలో కనిపించింది. చనిపోయిన వ్యక్తి హనుమాన్ నగర్‌కి చెందిన ఆవుల వంశీగా గుర్తించారు. గత నెల 24 వ తేదీ నుంచి వంశీ కనబడడం లేదంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సుమారు పది రోజుల కిందే ట్యాంకులో పడి చనిపోయినట్టుగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉంటే మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. మంచి నీటిని అందించే విషయంలో ప్రజల ప్రాణాలతో మున్సిపాలిటీ సిబ్బంది చెలగాటం ఆడుతున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ విషయం అందరికీ తెలియటంతో గత పదిరోజులుగా ఆ నీటినే తాగుతున్న జనాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ పరిస్థితి ఏంటని టెన్షన్ పడుతున్నారు. కొందరు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. గతంలోనూ నాగార్జునసాగర్ మున్సిపాలిటీ వాటర్ ట్యాంకులో దాదాపు 30 కోతులు మరణించగా ఆ నీటినే ప్రజలు వాడుకున్న ఘటన తెలిసిందే. ఆ ఘటన మరువకముందే నల్గొండ మున్సిపాలిటీలో ఇప్పుడు ఏకంగా మనిషి మృతదేహమే కనిపించడం స్థానికంగా కలకలం రేపింది.

# సుప్రీంలో వైసీపీకి ఎదురుదెబ్బ

## - వైసీపీ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను తోసిపుచ్చిన వైనం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు సైతం గట్టి షాక్ ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు అంశంలో ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) జారీ చేసిన మార్గదర్శకాలను సవాల్ చేస్తూ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ ఎల్ పీ)ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదే వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఇప్పటికే వైసీపీ పిటిషన్ ను తిరస్కరించింది. పోస్టల్ బ్యాలెట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ' పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉండి ఆ అధికారి పేరు, హెూదా, అధికారిక ముద్ర (సీలు) లేకున్నా ఆ ఓట్లు చెల్లుబాటవుతాయంటూ ఈసీ మే 30న ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. అయితే ఈ ఉత్తర్వులపై వైసీపీ తొలుత ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలంటూ రిట్ పిటిషన్ వేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు వైసీపీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు వెలువరించింది. హైకోర్టులో వాదనల సందర్భంగా ఎన్నికల సంఘం (ఈసీ) తరఫు న్యాయవాది వాదిస్తూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

ఒకవేళ పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించారు. దీంతో ఈసీ వాదనతో జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. పిటిషన్ ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించింది. అయితే హైకోర్టు తమ వాదనను పట్టించుకోలేదంటూ వైసీపీ ఆదివారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మరోవైపు ఈ కేసులో హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేసిన విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ.. సుప్రీంకోర్టులో కేవియట్ వేశారు. తీర్పు వెలువరించే ముందు తన వాదనలు కూడా వినాలని కోరారు. అయితే వైసీపీ పిటిషన్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# గోడకూలి ఇద్దరు చిన్నారులు మృతి

## ఆడుకుంటుండగా ఘటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవుపల్లి డివిజన్ బాబుల్‌రెడ్డి నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పాతగోడ కూలి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడగా ఆసుపత్రిలో జాయిన్ చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన పలువురు బాబుల్ రెడ్డి నగర్ పారిశ్రామిక వాడలో పని చేస్తున్నారు.స్థానికంగా ఇళ్లను అద్దెకు తీసుకొని కుటుంబాలతో సహా జీవిస్తున్నారు. ఈ క్రమంలో నలుగురు చిన్నారులు ఇంటి ఆవరణలో ఆడుకుంటూ ఉండగా సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఓ పాత గోడ నాని కూలిపోయింది. ప్రమాదంలో నూర్జాన్(8) ఆసిఫ్ ఫర్వీన్ (3) అనే ఇద్దరు చిన్నారులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గాయపడిన చిన్నారులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అప్పటి వరకు ఆడుకుంటున్న చిన్నారులు అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోవటంతో స్థానికంగా విషాదం అలముకుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

## - సుమోటోగా స్వీకరించిన హైకోర్టు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ప్రకంపనలు రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును తెలంగాణ హైకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మీడియాలో విపరీతంగా వరుసగా కథనాలు రావడంతో హైకోర్టు స్పందించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం ఈ కేసును సుమోటోగా స్వీకరించగా.. మంగళవారం (జూన్ 4) మధ్యాహ్నం ఈ పిటిషన్‌ను విచారణ చేపట్టనుంది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో) మాజీ అధికారులు ప్రభాకర్ రావు, భుజంగ రావు, ప్రణీత్ రావు, తిరుపతన్న నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడానికి వీరు అందరూ కలిసి పలువురు రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని ఇటీవలే పోలీసుల వాంగ్మూలంలో భుజంగరావు ఒప్పుకున్నట్లుగా మీడియాలో కథనాలు వచ్చాయి. ఇలా వరుసగా పత్రికల్లో వస్తున్న కథనాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. గతంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో కూడా హైకోర్టు న్యాయమూర్తి ఫోన్‌ను సైతం ట్యాప్ చేసినట్లు భుజంగరావు చెప్పినట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. దీంతో వాటిని కూడా హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం ఈ కేసును సుమోటోగా స్వీకరించింది.

# బెంగళూరు డ్రగ్ కేసులో నటి హేమకు రిమాండ్

## - 14 రోజులు జైలుకు తరలింపు



**బెంగళూర్ (ప్రశ్న న్యూస్)** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో నటి హేమకు బెంగళూరులోని కోర్టు 11 రోజుల (జూన్ 14 వరకు) జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆనేకల్ కోర్టులోని నాలుగో అదనపు సివిల్ జడ్జి సల్మా ఎ.ఎస్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం హేమను బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొలిసారి జారీ చేసిన నోటీసులకు అనారోగ్య కారణాలతో హేమ విచారణకు హాజరు కాని సంగతి తెలిసిందే. రెండోసారి కూడా బెంగళూరు పోలీసులు నోటీసులు జారీ చేయగా ఇప్పుడు ఆమె విచారణకు హాజరుకాక తప్పలేదు. సోమవారం ఆమె పోలీసులకు వద్దకు బురా? ధరించి విచారణకు వచ్చారు. మీడియా కంట పడకుండా ఆమె పూర్తిగా బురా? ధరించి కనిపించారు. పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసిన మరో వ్యాపారిని కూడా సీసీబీ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, పోలీసులు హేమను కోర్టుకు తీసుకెళ్లగా అక్కడ హేమ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తానేం తప్పు చేయలేదని మీడియా తనపై ఇప్పటిదాకా రాసినదంతా అబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్త నమూనాలు, గోళ్లు, వెంట్రుకలు, యూరిన్ వంటి శాంపిల్స్ ను కాసేపటి క్రితమే సేకరించారని అన్నారు. "నేనేం తప్పు చేయలేదు. ఇప్పుడు నన్ను తీసుకొచ్చారు. అసలు నేను హైదరాబాద్ నుంచి ఆ వీడియో పంపాను. నన్ను ఎలా తీసుకెళు న్నారో సీసీబీ వారికి చెప్పాను. మందు తాగలేదు, బర్త్ డే కేక్ కట్ చేసి హైదరాబాద్ వచ్చాను. నేను మా ఇంటి నుంచి బిర్యానీ వీడియో అప్‌లోడ్ చేశాను" అని హేమ తెలిపారు. కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో పోలీసులు ఆమెను పరప్ప అగ్రహార జైలుకు హేమను తరలించారు. అంతకుముందు కేసీ జనరల్ ఆసుపత్రిలో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588